# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## సంక్షేమ, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉంది



శంకుస్థాపన చేస్తున్న మంత్రి 2లో



2 లో..

అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు నిరీక్షణ

సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు

# రేషన్ కార్డుల జాడేది




సిరిసిల్ల, ప్రభాతవార్త :

కొత్త రేషన్ కార్డు కోసం ఏడు సంవత్సరాలుగా పిల్లల పేర్ల చేర్పులకు, చిరునామా మార్పునకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఈ నిరీక్షణ ఎప్పటి వరకు తప్పుతుందోనని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువగానే ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రేషన్ కార్డు ఆధారంగానే నివాసం కులము ఆదాయం ధృవీకరణ పత్రాలు మరియు గృహ నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా ఆరోగ్యశ్రీ పీఎంజేపి పథకాలతో వైద్య సౌకర్యాలు ప్రభుత్వాలు అందిస్తున్నాయి.

## వైద్య వ్యాపారంలో...

# సామాన్యుడే సమిధ!



వివరాలు 2లో..

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వైద్యంలో పునర్జన్మ లభిస్తుంటే వైద్య వ్యాపారంలో మాత్రం సామాన్యుడు సమిదవుతున్నాడు. రోగం కోసం వైద్యం కాకుండా డబ్బుల కోసం వైద్యం జరగుతుండడంతో ఏటా వేలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అతిపెద్ద ఆదాయ వనరు పేద సామాన్య ప్రజానికి వచ్చే వ్యాధులే. సంపన్న వర్గాలకు వేలునొప్పి లేస్తేనే నిజామాబాద్ ఆసుపత్రికి పరుగులు పెడుతారు కానీ ప్రాణం పోయే పరిస్థితి వచ్చిన సామాన్యులు మెట్‌పల్లి దాటిపోలేరు. అటువంటి అల్పదాయ వర్గాలపైనే ధనార్జన కోసం భగవంతుని స్వరూపమైన వైద్యులు తమ ప్రతాపాన్ని చూపితే సామాన్యుని రోగాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని అడ్డమైన పరీక్షలు, అవసరమైన వైద్యంతో పీల్చి పిప్పి చేస్తున్నారు.



2వ పేజీలో...

## దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

హుజూరాబాద్, ప్రభాతవార్త :

దళిత బంధుతో దళితులు అర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన దళిత



16వ పేజీలో...

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్‌లు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతలు స్వీకరించారు.



8వ పేజీలో...

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలన చేసి వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

# రేషన్ కార్డుల జాడేది

మొదటి పేజీ తరువాయి...

ఈ పథకాల ప్రయోజనాలు అందాలంటే పేదలకు రేషన్ కార్డు అందులో అందరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు ఉండాలి. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు చిరునామాలు మారినప్పుడు నియమ నిబంధనల మేరకు వాటిని మార్చుకునే అవకాశం ఉంది. అప్పుడే వారికి అక్కడ నివాసం ఉన్నట్టు స్థానికత లభిస్తుంది. దాని ఆధారంగానే వారికి అన్ని పథకాలు దక్కుతాయి. అవి లేకపోతే అధికారులు వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. అయితే ప్రభుత్వం 2016 నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. అయితే కొందరికి హుజురాబాద్ ఎలక్షన్ అప్పుడు ఆమోదం పొందాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా వ్యాప్తంగా 12595 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 11374 ఆమోదం పొందాయి. వివిధ కారణాలతో 1221 రేషన్ కార్డులు తిరస్కరణకు గురయ్యాయి. పేరు నమోదు కోసం జిల్లా వ్యాప్తంగా 36070 మంది రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు నమోదు కోసం మీసేవా కేంద్రాలలో రూ.45 చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి మండలంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారునికి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశీలనలో ఇంకా 8,337 పెండింగ్‌లో ఉన్నాయి. ఎమ్మార్వో పరిశీలనలో 1,080 ఉన్నాయి. జిల్లా సివిల్ సప్లయ్ అధికారుల వద్ద 10,475 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 15,232 పేర్ల నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆమోదం ఇప్పటి వరకు లభించాయి. వేరొక చోట రేషన్ కార్డులో పేరు ఉండి మరోచోట దరఖాస్తు చేసుకున్న వారి 946 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. కొత్త దంపతులకు పుట్టిన పిల్లల పేర్లను వారి కుటుంబ సభ్యునిగా రేషన్ కార్డులో చేర్చాల్సి ఉంది. అందుకు సంబంధించిన మీసేవా/ఈ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం వాటిని ఆమోదించడం లేదు. దాని ఫలితంగా వారు సంవత్సరాల తరబడి ఇతర ప్రయోజనాలు మరియు చౌక బియ్యం కోల్పోతున్నారు. పిల్లల వివిధ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ప్రమాదాలు జరిగినప్పుడుఅనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ కార్డు ప్రయోజనాలు లభించక వైద్యం కోసం నిరుపేదలు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని దారిద్ర్య రేఖకు దిగువనున్న బాధితులు వాపోతున్నారు.

**రెండేళ్ల క్రితం దరఖాస్తు చేశాను...**

రాజన్న సిరిసిల్ల జిల్లా లింగన్నపేట గ్రామానికి చెందిన నాయకుడు 2021లో రెండేళ్ల క్రితం పాప పేరు రేషన్ కార్డులో నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇప్పటి వరకు పేరు నమోదు కాక చౌక బియ్యం మరియు ప్రభుత్వ పథకాలు తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి కొత్త పిల్లల పేర్లను రేషన్ కార్డులో చేర్పాలని కోరాడు.

**ప్రభుత్వం ఆమోదించాలి....**

అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే అన్ని దరఖాస్తులను పరిశీలించి ఆమోదిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు.

# దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మొదటి పేజీ తరువాయి...

బంధు లబ్ధిదారుల ఫోటో అప్లోడ్, వాహన రిజిస్ట్రేషన్ వివరాలు దళితబంధు యాప్‌లో నమోదు, అవగాహన కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు ద్వారా అందిస్తున్న ఆర్థిక చేయూతతో ప్రయోజనం పొంది ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు. హార్వెస్టర్, జెసిబి, డిసిఎం, కారు, ఆటోలు పొందిన లబ్దిదారులు ప్రతి రోజు వాహనాలు నడిపి ఆర్థికంగా ఎదగాలన్నారు. దళిత బంధు యాప్‌లో ఫోటో, రిజిస్ట్రేషన్ వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. దళితబంధు యాప్‌ల నమోదు చేయడం వల్ల లబ్దిదారులకు దళిత రక్షణ నిధి ద్వారా లబ్ది పొందవచ్చునని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దళిత బంధు లబ్దిదారులతో వాహనాల ద్వారా ప్రతి నెల ఎంత ఆదాయం వస్తుంది. జీవన స్థితిగతుల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహన రిజిస్ట్రేషన్ గురించి జిల్లా రవాణా శాఖ అధికారులు సిబ్బంది లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా రవాణా అధికారి చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి నాగార్జున, ప్రత్యేక అధికారి సురేష్, హుజూరాబాద్ ఆర్డీవో హరిసింగ్, ఎంవిఐ సిరాజ్ రహ్మాన్, క్లస్టర్ అధికారులు రాజ మనోహర్, శ్రీనివాస్, మధుసూదన్, నేతనియల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉంది

## సింగరేణిలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం... రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని రాష్ట్రం తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని, రాష్ట్ర ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహించి అభివృద్ధి పనుల కార్యక్రమ ప్రారంభానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిలాఫలకం ఆవిష్కరించారు. వారికి డివిజన్ ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ ం కోసం నిరంతరంగా శ్రమిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే పట్టణ ప్రగతి నిధులను ఏర్పాటు చేసి, పట్టణాలను విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో నిధులను కేటాయించకుండా పట్టణాలు దుర్గర పరిస్థితులు ఎదుర్కొన్నాయని అన్నారు. కెసిఆర్ ప్రత్యేక దృష్టితోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. పట్టణ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండటానికి పట్టణ ప్రగతి నిధులను ప్రతి నెల కోటి రూపాయలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 35 కోట్ల ద్వారా అభివృద్ధి పనులు జరిగాయని, అదేవిధంగా వివిధ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా రామగుండం ప్రాంతంలో కాలుష్యం ఎక్కువగా ఉందని, స్థానిక పరిశ్రమలు చొరవ తీసుకొని మొక్కలను విరివిగా నాటాలని అన్నారు. పర్యావరణంపై స్థానిక సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ తదితర సంస్థలు ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడిన తరువాత పల్లె, పట్టణం అనే తేడా లేకుండా వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడం జరుగుతుందని అన్నారు. మంచి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తవుతాయని పేర్కొన్నారు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

అనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందులో భాగంగానే రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కల్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తూ పేద ప్రజల గుండెల్లో దేవునిగా కొలువు తీరాడని అన్నారు. అదేవిధంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజా సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని, రామగుండం అభివృద్ధి మడమ తిప్పని విధంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాకుండా విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద యువతులకు, మహిళలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో కెసిఆర్‌కు మద్దతు పలికి, బిఆర్ఎస్ ఆటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు, ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, పెంట రాజేష్, జనగామ కవిత సరోజిని, కో ఆప్షన్ మెంబర్ వంగ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, అచ్చ వేణు, గంగ శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, కలువల సంజీవ్, పీచర శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఎండతీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త):



ఎండతీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసి కార్యాలయంలో వేసవి ఎండదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి నెల నుంచే ఎండలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, ఆస్పత్రుల్లో అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉపాధిహామీ పథకం పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వేసవిలో పాటించాల్సిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను సిద్ధం చేయాలని అన్నారు. మండల, మేజర్ పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల సంరక్షణ చర్యలపై జాగ్రత్తలు తెలియజేయాలని సంక్షేమాధికారికి సూచించారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో వేసవిలో ఆరోగ్య పరిరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మార్చి 1వ తేదీ నుంచి ప్రధాన కూడళ్లలో మంచినీటి కియోస్కులు ఏర్పాటు చేయాలని, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేపించాలని చెప్పారు. మంచినీటి పైపులైన్ లీకేజీలు లేకుండా చూడాలని, లీకేజీలు ఉంటే తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# వైద్య వ్యాపారంలో... సామాన్యుడే సమిధ!

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికి వైద్యులు భగవత్ స్వరూపులు అనే పదానికి అర్థం పడుతూ సామాన్యుల సేవలో తరిస్తున్న వారు ఉన్నారు. కొన్ని ఆసుప త్రుల దోపిడి ఇప్పుడు చర్చనీయాంశమైంది. గడిచిన రెండు దశాబ్దాలుగా మెట్‌పల్లి పట్టణం మెడికల్ హబ్‌గా మారింది. నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లి మండలం, నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఏరియాతో పాటు కొన్ని ప్రాంతాల వారు కూడా వైద్యశాల కోసం మెట్‌పల్లి పట్టణానికి వస్తున్నారు. మెట్‌పల్లి చేరితే చాలు ప్రాణాలు నిలబడతాయన్న ఆశ జనంలో ఉంది. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో క్రమేపీ మార్పులు వస్తున్నాయి. కొన్ని ఆసుపత్రులు, కాసుపత్రులుగా మారడంతో ప్రజల్లో అనుమానాలు బలపడుతున్నాయి. లేని రోగాలను చూపి వైద్యం చేయడం ముఖ్యంగా వైద్య పరీక్షల్లో కొందరు అవలంబిస్తున్న తీరు అత్యంత జుగాస్సాకరంగా ఉంది. మెట్‌పల్లి వైద్యులు చైతన్య శీలురని, ప్రగతిశీల భావాలు ఉన్న వ్యక్తులని గతంలో ఒక భావన ప్రజల్లో ఉండేది. ఇప్పుడు ధనార్జన లక్ష్యంగా కొన్ని ఆసుపత్రులు వెలవడం రోగిని ఆకర్షించేందుకు ఎరవేసే విధానం విమర్శలకు తావిస్తోంది. వైద్యం అనేది సహాయక చర్య, కాలానుగుణంగా వ్యాపారంగా మారింది. ఆసుపత్రి నిర్వహణ పెట్టుబడితో కూడుకున్నది పెట్టుబడి లాభాన్ని కోరుకుంటుంది కాబట్టి ఆ లాభం కోసం మేము కొందరిని ఆర్థికంగా ఇబ్బంది పెడదామన్న విధానమే సరికాదు అన్నది ప్రజల వాదన. మెట్‌పల్లిలో ఆసుపత్రులకు వచ్చే వారిలో నూటికి 90శాతం మంది పేద, మధ్య తరగతి ప్రజలే. సంపన్న వర్గాలు మెట్‌పల్లి ఆసుపత్రికి రావాల్సి వస్తే ఎవరి చేతిలో రికమండేషన్ ఉంచుకోవడం, లేదా వైద్యులను ఇంటికి పిలిపించుకోవడం. కానీ ఖర్చు లేకుండా వైద్య సేవలు పొందడం జరుగుతుంది. వారికి ఎటువంటి లోపం జరగకుండా సకల చర్యలు చేపట్టే వైద్యులు సామాన్యుల పట్ల మాత్రం ఎందుకు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు అర్థం కావడం లేదని వామపక్ష భావజాలం కలిగిన ఓ వైద్యుడు అన్నారంటే పరిస్థితి ఏ రకంగా అర్థం చేసుకోవచ్చు ఎప్పుడు లేనంతగా వైద్య రంగం పైన విమర్శలు ఎక్కువవుతున్నాయి. అనవసర వైద్యం చేయడం ఏదన్నా జరిగిందంటే బాధ్యతలకు లక్షల్లో డబ్బు చెల్లించడం మళ్లీ ఆడబ్బు గుంజేందుకు వక్రమార్గాలు వెతికి రావం ఇదే కొందరికి ప్రధాన వృత్తిగా మారింది. కాకులు కొట్టి గద్దలకు వేసినట్లు, సామాన్యులను పిండి మధ్యవర్తులకు దారపోస్తున్నారు. ఇంత జరుగుతున్న వైద్య ఆరోగ్య శాఖ మాత్రం సూక్త చేతనవ్యవస్థలో ఉంది. ఎవరి పని వాళ్ళు చేసుకుంటున్నారు మధ్యలో మేము ఎందుకు అన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ వ్యవహరిస్తుంది. అదేమంటే ప్రైవేట్‌కు ఎందుకు ప్రభుత్వ ఆసుపత్రులు ఉండగా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం లేకనో అక్కడకు పోతే ప్రాణాలు దక్కవనే భయమో, ప్రైవేట్ వైద్యులపై ఉన్న నమ్మకమో కానీ చాలా మంది ప్రభుత్వ ఆసుపత్రుల వైపు కన్నెత్తి చూడటం లేదు. అంత నమ్మకంతో ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయిస్తున్న వారి పట్ల ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్న వైద్యులలో మార్పు రావాల్సి ఉంది. లేకపోతే ప్రజలు మార్పు కోరుకుంటే కొన్ని వైద్యశాలలు మూతపడక తప్పదు.

# ప్రజలు స్వచ్ఛమైన మంచినీరు త్రాగాలి-ఏమ్మెల్యే దుద్దిళ్ళ

రామగిరి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

మండలంలోని పన్నూరు గ్రామంలోని ప్రజలు స్వచ్ఛమైన మంచినీరు త్రాగాలని అందుకు తమ బాధ్యతగా వారి స్వచ్ఛమైన నీరును అందించడంలో భాగంగా నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభంమని సోమవారం మంథని ఏమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు (ఏఐసీసీ కార్యదర్శి) అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే పన్నూరు ఎంపీటీసీ చిందం మహేష్ తమ గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధికరణ మంచినీరు అందడం లేదని గతంలో విన్నవించడం జరిగిందన్నారు. ఈక్రమంలో గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందివ్వడంలో భాగంగా ఈనూతన మంచినీటి



శుద్ధికరణ ప్లాంట్ ఏర్పాటుకు తన నిధుల్లోంచి నుంచి రూ.3లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈక్రమంలో ఏంపీటీసీ మహేష్ ప్రత్యేక చొరవతో ఆర్ఓ ప్లాంట్ పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ మంచినీటి శుద్ధికరణ ప్లాంట్‌లో శుద్ధికరణ జరిగిన నీటిని త్రాగాలన్నారు. అంతక ముందు పూర్తయిన మంచినీటి శుద్ధికరణ కేంద్రంను స్థానికి సర్పంచ్ అల్లం పద్మ, మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌లతో కలిసి ఏమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈక్యాక్రమంలో ఆయన వేంట పన్నూరు ఎంపిటీసీ2 కొప్పుల గణపతి, కాంగ్రేస్ నాయకులు తొట చంద్రయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సందానందం, కాట సత్యం, శ్రీనివాస్, తదితర నాయకులున్నారు

## సీఎంపిఎఫ్,పెన్షన్ చిట్టీలు ఇవ్వాలని ఐఎఫ్‌టియూ ధర్నా

రామగిరి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి సీఎంపిఎఫ్. పెన్షన్‌కి సంబంధించి వివరాల స్లిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో సోమవారం ఆర్జీ3 జీయం కార్యలయం ముందు ఆర్జీ3 ఏరియాలోని వివిధ గనుల ప్రాంతాల్లో పని చేస్తున్న కార్మికులతో కలిసి ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత 3సంవత్సరాలకుపై వారికి సంబంధించిన సీఎంపిఎఫ్ చిట్టిలు. పెన్షన్ రికవరీలకు సంబంధించి వివరాల కూడిన స్లిప్‌లు ఇవ్వడం లేదని వెంకన్న అన్నారు. దీనివల్ల చనిపోయిన, వివిధ కారణాలతో విధులకు రాని పలువురు కార్మికులకు సంబంధించి సీఎంపిఎఫ్ చీట్టిలు. పెన్షన్‌కి సంబంధించి వివరాల స్లీప్ లేకపోవడంతో అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా కార్మికులతో ధర్నా అనంతరం సంబంధించి సీఎంపిఎఫ్ చీట్టిలు. పెన్షన్ స్లీప్‌లను వేంటనే కార్మికులందరికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్జీ3 ఏరియా ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతికి వినతిపత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో పులిపాక రమేష్, లింగయ్య, కుమార్, తదితరులు కంట్రాక్టు కార్మికులున్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పాటి ప్రేమ్ కుమార్(24) అనే యువకుడు ఫిట్స్‌తో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ప్రేమ్ కుమార్ గత కొద్ది రోజుల నుండి అంగవైకల్యంతో బాధపడుతూ సోమవారం వేముల వాడ ఆసుపత్రిలో ఫిట్స్‌తో మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు మల్లవ్వ, లింగయ్యలు కుమారుడు మృతితో బోరున విలపించారు.

## బాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

ప్రైవేటు రంగంలో గల స్టార్ హెల్త్, అల్ అయిడ్ ఇన్సూరెన్స్ కంపెనీలలో సేల్స్ మేనేజర్ ట్రైనింగ్ సేల్స్ మేనేజర్ ఉద్యోగాల భర్తీకి ఈనెల 22న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉపాధీ కల్పన కేంద్రంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధీ కల్పనాధికారి సత్తెమ్మ తెలిపారు. ఆయా కంపెనీలో 55 ఉద్యోగాలు కలవని 25 సంవత్సరాలు పైబడిన డిగ్రీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని రెండవ అంతస్తులోని ఉపాధీ కార్యాలయంలో నిర్వహించే ఈ జాబ్ మేళాకు ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు సెల్ 8179238629 లేదా 9182494837 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## కాసులు కురిపిస్తున్న అక్రమ ఇసుక రవాణా

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రం నుంచి ఇతరగ్రామాలకు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా ఇసుక మాఫియాకు కాసులు కురిపిస్తుంది. అక్రమ ఇసుక రవాణా మూలంగా వాగు అంచున ఉండే రైతులు వ్యవసాయ బావులు వేసవికి ముందే భూగర్భ జలాలు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయని, గీత కార్మికుల తాటి చెట్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రామడుగు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అంజయ్యకు ఇసుక రవాణాను అరికట్టాలంటూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా గీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఇతర గ్రామాలకు అమ్ముకుంటూ లక్షలు దండుకుంటున్నారని పేర్కొన్నారు. ఇసుకట్రాక్టర్ యజమానులపై పోలీసు యాంత్రంగం రెవెన్యూ శాఖ మైనింగ్ శాఖ అధికారుల నియంత్రణ కొరవడడం వల్లే ఇసుక బకాసురులు యదేచ్ఛగా దందాను నడిపిస్తున్నారని వివరించారు. మరికొందరైతే తమకు ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతూ కల్లు కుండలను పగలగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు ఏకమై అక్రమ ఇసుక ట్రాక్టర్లపై కఠినమైన ఆంక్షలు విదిస్తే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు.

## మహాశివరాత్రి ఆర్జిత సేవల ద్వారా ఆదాయం కోటి 21 లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి సందర్బంగా ఆర్జిత సేవల ద్వారా రూ. కోటి 21 లక్షల 99 వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రసాదాల విక్రయాల ద్వారా 55,24,940 రూపాయలు, కోడెటికెట్ల ద్వారా 48,58,000 రూపాయలు, ఆర్జిత సేవల ద్వారా రూ.1,32,832, కేశఖండనం ద్వారా రూ.4,36,300లు, శ్రీఘ్ర దర్శనం ద్వారా4 లక్షల 3 వేలు, అతి శ్రీఘ్ర దర్శనం ద్వారా 4 లక్షల 15 వేల 200లు , బిపిటి టికెట్ ద్వారా 1 లక్ష 81 వేల 120, బిఎస్‌టి టికెట్ ద్వారా 1 లక్ష 28 వేల 640, ఎన్ఎస్‌టి టికెట్ ద్వారా 13,930, చౌల్ట్రీస్ కిరాయి ద్వారా రూ.64 వేల 94 రూపాయలు, మిగతావి రూ.40,949 రూపాయలు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.

## రేపు రాజన్న ఆలయ హుండీల లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీలను బుధవారం నాడు లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో హుండీ లెక్కింపు జరపనున్నారు.

# నేరాలు-దారుణాలు

## సీఎస్ఆర్ నిధులను వినియోగించుకోవాలని విన్నపం

రామగిరి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ పరిధిలోని సీఎస్ఆర్ నిధులను గడువు లోపు వినియో గించు కోవాలని ఆర్జీ3 ఏరియా (సీఎస్ఆర్ కన్వీనర్) ఎస్ఓటూ జీయం గుంజ పడిగే రఘుపతి జిల్లా జెడ్పీ చైర్మెన్‌కు విన్నవించారు. సోమవారం ఆర్జీ3 ఏరియా సీఎస్ఆర్ కన్వీనర్ గుంజపడిగే రఘుపతి జిల్లా జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్‌ను కలిశారు. ఈసందర్బంగా సీఎస్ఆర్ కొత్త చట్టం నింబంధనలను ఆయనకు తెలియజేశారు. అదే విధంగా 19-20 సంవత్సరా కాలంలో మంజూరైన సీఎస్ఆర్ నిధులను మూడు సంవత్సరాలోపు మార్చి 31లోపు వినియోగించుకొని తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవాలని లేకుంటే కొత్త చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వంకు మంజూరైన నిధులు బదిలీ అవుతాయని తెలిపారు. ఈసందర్బంగా నిధులతో చేప్పటాల్సిన పనులను పరిశీలించి పూర్తి చేసుకునేలా కృషి చేస్తామని పుట్టమధుకర్ పేర్కొన్నారు.

## సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత ఫిబ్రవరి 22న ఆవిర్భవించిన సిపిఐఎంఎల్ ప్రజాపంథా యొక్క ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 22న ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కన్వీనర్ గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, గుమ్మడి వెంకన్నలు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారత కమ్యూనిస్ట్ విప్లవ ఉద్యమం ప్రారంభమై 103ఏళ్లు అయ్యిందని తెలిపారు. ఈ క్రమంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా చేపడుతామని, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఎఫ్‌సిఐ మాజీ కాంట్రాక్టు కార్మికులకు గేట్ పాసులు ఇవ్వాలని, లేకపోతే వారి కుటుంబాలతో కలిసి గేట్ ముందు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆడేపు శంకర్, భూషవేణి క్రిష్ణ, తీగుట్ల రాములు, నస్పూరి లక్ష్మి, ఇనుగాల రాజేశ్వర్, మార్త రాధ, మెతుకు వెంకటేశం తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చేయడం తప్ప చేసిందేమీ లేదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం నిధులతో ఇచ్చే సంక్షేమ పథకాలను పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చేయడం తెలంగాణలో కెసిఆర్ సర్కారు చేసిందేమీ లేదని బిజెపి దళిత మోర్చ జాతీయ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ఇన్‌ఛార్జి ఎస్.కుమార్ అన్నారు. బిజెపి శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ 83, 84, 85 బూతులకు సంబంధించిన జిఎం కాలనీ శక్తి కేంద్రం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షతన స్థానిక జిఎం కాలనీలోని హనుమాన్ టెంపు వద్ద సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రజలు అధికారంలోకి తీసుకు రావాలనికోరారు. సమావేశంలో కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మల్కాపూర్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి తడగొండ నర్సయ్య, గుండబోయిన సదానందం, రాదండి శ్రీనాథ్, హరీష్, విశ్వనాథ్ తదితరులున్నారు.

# ఇలా దుబ్బ రాజన్న, భక్తి పార వైశ్యం

**భక్తుల గుండెల్లో పాగా...ముక్కంటికి భక్త కోటి నిరాజనం.... వైభవంగా దుబ్బ రాజన్న రథోత్సవం.... ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు... పోతురాజుల విన్యాసాలు.....**

సారంగాపూర్,ప్రభాతవార్త :

ఈశ్వర...పరమేశ్వర....ఓం నమఃశివాయ అంటూ భక్తజనం ప్రణమిల్లుతుండగా దుబ్బ రాజన్న రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథంపై ఆది దంపతుల విహారిస్తుండగా వేలాది మంది భక్తులు తరించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం మండలంలోని పెంబట్ల-కోనాపూర్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన దుబ్బరాజన్న క్షేత్రంలో ఉప్పొంగిన భక్తి పారవశ్యం దుబ్బ రాజన్న రథోత్సవం, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెంబట్ల-కోనాపూర్ గ్రామంలో సోమవారం దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం అంగరంగా వైభవంగా కన్నుల పండుగ సాగింది. సుమారు ఒక లక్షకు పైగా భక్తులు రథోత్సవం వేడుకలు వీక్షించి దుబ్బ రాజన్నకు నీరాజనం సమర్పించారు. దుబ్బ రాజన్న బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం చివరి రోజు



కావడంతో ఆలయం ఆశేష భక్తజనం మధ్య ఆలయం కిక్కిరిసి పోయింది గండదీపం, గజాస్తులం, బెల్లం మొక్కులు, కోడె మొక్కులు తదితర పూజలు నిర్వహించారు.

**రథత్సోవం ప్రాముఖ్యత....**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆది దంపతుల రథోత్సవం అంబరాన్ని అంటింది ఉదయం స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం ముందు కొమ్ములతో మొక్కజోన్న కర్రలతో గుమ్మడి కాయలతో స్వామి వారి రథాన్ని అలంకరించారు. రథం ముందు, బలిహారణ నవగ్రహణ బంధన, దిష్టి కుంభం, రథాంగా హోమాది పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయ అర్చకులు కైలాసం, చంద్రశేఖర శర్మ, సాగర్, మధుకర్‌లు పాల్గొన్నారు. ప్రత్యేక వేషధారణలతో ప్రత్యేక వేశాధారణలతో కాగడాలతో కోలా టాలతో పోతు రాజు నృత్యాలతో ఒగ్గు కళాకారుల విన్యాశాలతో భక్తులను అలరించారు. రథం ఆలయం నుండి బయలుదేరి ఆలయ చుట్టూ శోభా యాత్ర నిర్వహించారు. దీన్ని వేలాది మంది భక్తులు రథోత్సవం ఆలయం చుట్టు ఉండి వీక్షించారు. తిరిగి రథోత్సవం ఆలయం చుట్టు ఉండి వీక్షించారు. తిరిగి రథాన్ని ఆలయం లోనికి స్వామివారిని తీసుకవచ్చారు. రథం ముందుకు కదలడానికి గట్టి బందోబస్తు చర్యలు భక్తులకు ఇబ్బంది కలుగకుండ ఎస్పీ భాస్కర్, డిఎస్‌పి ప్రకాష్ ఆదేశానుసారం సిఐ ఆరీఫ్, ఎస్సైలు మనోహర్‌రావ్, కిరణ్, అజయ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి కోత్నాన్ని కాంతారెడ్డి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తహశీల్దార్ రవీంధర్, ఎంపిపి కోల జమునశ్రీనివాస్, జెడ్పిటిసి సభ్యుడు మేడిపల్లి మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సోల్లు సురేంధర్, నాయకులు ముప్పాల రాంచందర్ రావు, కొల్మూల రమణ, సర్పంచులు రాజన్న, ఆకుల జమున రాజిరెడ్డి, రమేష్, రాజేంధర్‌రెడ్డి, అర్రె లక్ష్మి, ఆలయ అర్చకులు సాగర్, చంద్రశేఖర్‌శర్మ, గోవర్ధన శర్మ, రినోవేషన్ కమిటీ సభ్యులు ఒడ్నాల జగన్, శేఖర్‌గౌడ్, రాకేష్, లక్ష్మిరాజం, కవిత నరేష్, శ్రీనివాస్, రమేష్, గోపాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించే వరకు విశ్రమించవద్దు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా గులాబీ జెండాను ఎత్తి ఉద్యమించి లక్ష్యాన్ని ఏ విధంగా ముద్దాడామో... అదే పంథాలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ముద్దాడే దాకా నిద్రపోవద్దని రాష్ట్ర ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జరిగిన రామగుండం నియోజక వర్గంలోని 259 పోలింగ్ బూత్ కమిటీ బిఆర్ఎస్‌పార్టీ కన్వీనర్, కో కన్వీనర్, ఇన్‌ఛార్జిల ప్రత్యేక సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం అలసత్వం వహిస్తే అవాస్తవాలు, అబద్ధాలు రాజ్య మేలుతాయనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలని అన్నారు. ఈ విషయంలో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక సుక్షితుడైన సైనికుడిలా పని చేయాలని అన్నారు. అసత్యాలపై చర్చ పెట్టి, వాస్తవాలను ప్రజలకు తెలిజేయాల్సిన అవసరం మనపై ఉందని అన్నారు. పార్టీ పటిష్టత కోసం ముందుకు సాగుతున్న క్రమంలో అవాంతరాలు, అడ్డంకులు వస్తాయని, వాటిని తట్టుకొని ఒక శపథం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు.

**కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొట్టి విన్నింగ్ టీంగా పని చేయాలి: కోరుకంటి**

రామగుండం నియోజక వర్గంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని, ఎంత మంది



ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా వాటిని తిప్పి కొట్టి విన్నింగ్ టీంగా ముందుండి పని చేయాలని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పోలింగ్ బూత్ కన్వీనర్, కో కన్వీనర్, ఇన్‌ఛార్జిలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాలతో ప్రతి వెయ్యి మంది ఓటర్లకు ఒక బూత్ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్, ఇన్‌ఛార్జిలను నియమించామని, వారంతా తమ పరిధిలోని వెయ్యి మంది ఓటర్లను, వంద మందికి ఒక టీంగా తయారు చేసి ఆయా టీంలకు ఉత్సాహవంతులైన బిఆర్ఎస్ పార్టీ సుశిక్షతులైన సైనికులను నియమించుకోవాలని అన్నారు.

**అనవసర విషయాను పక్కన పెట్టాలి- అభివృద్ధిని వివరించాలి: పుట్ట**

ఎన్నికలు వస్తున్నాయని ఎవ్వరూ ఆగమాగం కావద్దని, అనవసర విషయాలను పక్కన పెట్టి బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన విజయాలను, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపైనే చర్చించాలని అన్నారు. పార్టీలోని చిన్న చిన్న విషయాలను పెద్దగా పట్టించుకొని వాటిపైనే ఆలోచించి సమయాన్ని వృథా చేయవద్దని, మన కోసం పార్టీ చేసిన, రామగుండం ఎమ్మెల్యే చందర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం కార్యకర్తలకు ఐడి కార్డులను ప్రదానం చేశారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అకాల మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు పాలకుర్తి మండలం ఎలుకలపల్లికి చెందిన తుంగపిండి కనకయ్య, అంతర్గాం మండలం లింగాపూర్‌కు చెందిన మహమ్మద్ నజీర్ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 2లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మల్లావుజ్జుల విజయానంద్‌తోపాటు రామగుండం నియోజక వర్గానికి చెందిన కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజా గోస-బిజేపి భరోసా

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని చాకుంట గ్రామంలో ప్రజా గోస- బిజేపి భరోసా శక్తికేంద్ర ఇంచార్జీ పెద్ది వీరేశం అద్యక్షతన నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో చొప్పదండి మాజీ శాసన సభ్యులు బొడిగె శోభక్క గాలన్న హాజరై ప్రసంగించారు. ఈ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ వచ్చిన సమయంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని దళితులకుమూడు ఎకరాల భూమి ఇస్తామని దళితులకు దళితబందు ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దళితులను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్‌పార్టీపై మండిపడ్డారు. ఒక వైపువేసిన పంటలు కరెంటు లేక ఎండిపోతుంటే 24 గంటల కరెంటు ఇస్తున్నానని చెప్పడం సిగుచేటని అన్నారు. బిఆర్ఎస్ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, బిఆర్ఎస్‌పార్టీ ని రాబోయే రోజుల్లో ప్రజలు బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్, చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి గంకిడివెంకటరమణారెడ్డి, కార్యదర్శి జెటంగి సురేష్, మండల బిజెవైఎం ఉపాద్యాక్షులు ఎముండ్ల రవి, సోషల్ మీడియా కన్వీనర్ దాసరి వంశీ, దళితమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల సురేష్, బూత్ అద్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్, సంబోదువెంకటేష్, ముద్దం చందు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## తెలంగాణ ప్రజల అకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్

**- జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్**

రామడుగు ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కట్టుబడి అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణాని ప్రసాదిస్తే బిజేపి తెరాస రెండు కలిసి తెలంగాణని స్వప్రయో జనాలకు వాడుకుని ప్రజలని నట్టేటా ముంచారని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. కరీంనగర్ అప్పటి ఎంపి పొన్నంప్రభాకర్ అధికార పార్టీలో ఉండి కూడా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిని ఎదిరించి సొనియాగాందీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి సహచర ఎంపిలతో కలిసి సొనియాకు వివరించి పార్లమెంట్‌లో తెలంగాణ బిల్ ఆమోదం పొందడానికి పూర్తి స్థాయిలో పోరాటం చేసారని తెలిపారు. చివరికి ఆంధ్ర రాష్ట్ర ఎంపి లగడపాటి రాజగోపాల్ పొన్నం కళ్లలో పిప్పెర్ స్ప్రే చేసి కూడా బిల్ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ప్రాణాలకు తెగించి బిల్ పాసు చేయించారని కాని తెలంగాణ రాష్ట్రం బిజేపి, బిఆర్ఎస్ చేతుల్లో బంది అయ్యిందని, త్వరలోనే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు.

## తారక రత్నకు ఘన నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సినీ నటుడు, టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు నందమూరి తారక రత్నకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నివాళి అర్పించారు. 2001లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో తారక రత్న చేరి బిటెక్ సిఈసిలో



చదువుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రత్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మృతి పట్ల కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ విచారం వ్యక్తం చేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ కళాశాలకు ఆయనతో గల అనుబంధం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీనివాస్, నరేష్ కుమార్, పవన్ కుమార్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

## శివాజీ పోరాట స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలి

### శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



శివాజీ పోరాట స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలని, పెంపొందించుకుంటూ సమాజ హితానికి ఉపయోగపడాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావివద్ద శివాజీ విగ్రహానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి జీవన్‌రెడ్డి మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉన్నదని, శివాజీ పోరాట తత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణలోని ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పాటుపడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రమేష్‌రావు, నీలం పెద్దలు, కౌన్సిలర్ నక్క జీవన్, అనిల్, శివ, మధు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల రథోత్సవం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అయిన సందర్భంగా రథోత్సవ వేడుకల్లో భాగంగా శివపార్వతులను రథంపై ఉంచి, రథోత్సవం ప్రారంభించారు. ఈ మహోత్సవాన్ని చూడడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి లాగారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతిజితేంధర్, ఉప సర్పంచ్ రమేష్, ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్, ఆలయ కమిటీ సిబ్బంది అర్షకోట రమేష్‌బాబు, బంటి, మేడ సుధాకర్, గంగారెడ్డి, బెల్లాల సత్తన్న, చెప్పాల రాజన్న, రాయమల్లు, మేడ మల్లేష్, అర్చకులు యశోదరాజన్న, ప్రవీణ్, గూడెం సత్తన్న, విగ్నేష్, భక్తులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియు ఆర్జీ I ఉపాధ్యక్షునికి సన్మానం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ఐఎన్‌టియు ఆర్జీ 1 ఉపాధ్యక్షునిగా నియమితులైన కచ్చకాయల సదానందంకు సోమవారం ఓసిపి 5 కార్మికులు ఫిట్ సెక్రటరీ దేవేంద్ర చారి, బ్రాంచి సెక్రటరీ ఎట్టం క్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లం రాంమోహన్, ప్రభుదాస్, నజీర్, పొలాడి శ్రీనివాస్, వి.తిరుపతి రెడ్డి, ఎస్‌కె.కాసీం, రామారావు, సత్యనారాయణ, కిషన్ రెడ్డి, పందిళ్ల శ్రీనివాస్, జి.సత్యనారాయణ, బి.కనకయ్య, ఎం.అశోక్, కిష్టస్వామి, ఎం.సంపత్, టి.శ్రీనివాస్, సైపుల్లాఖాన్, నూతి రాజ్‌కుమార్, కాజా మొయినుద్దీన్ తదితరులున్నారు.

# అత్యంత వైభవోపేతంగా సాంబశివుని రథోత్సవం

### కనుల పండుగగా కళ్యాణం
### విజయవంతమైన నక్క రాజు గానస్వరాభిషేకం
### ఆధ్యాత్మిక ఉద్యమ కళాకారుడిగా గుర్తింపు
### భక్తులను ఆకట్టుకున్న ఒగ్గు కళాకారుల విన్యాసాలు, శివశక్తుల పేట తల్లులు,శివదీక్షాస్వాములు, శివతాండవం

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గ్రామ శివారులో గల సంతాన యుక్త శ్రీ సాంబశివ నాగేశ్వరాలయంలో ఆదివారం రథోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయ 17వ వార్షికోత్సవం, మహాశివరాత్రి, జాతర ఉత్సవాలు గత నాలుగు రోజులుగా ఘనంగా జరిగాయి. మహిళలు, పిల్లలు, భక్తులు, శివదీక్షా స్వాములు స్వయంగా రథాన్ని లాగి వారి భక్తిని చాటుకున్నారు. శనివారం రాత్రి బుగ్గారంలోని శ్రీ హనుమాన్ దేవాలయం నుండి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను నగర సంకీర్తనతో ఎదుర్కొని తీసుకొచ్చి ఆలయ ప్రాంగణంలో కళ్యాణం నిర్వహించారు. శనివారం రాత్రి 12.15 నిమిషాలకు లింగోద్భవ కాలమున శివునికి పత్రితో పూజలు చేసి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించారు. ప్రముఖ కళాకారులు నక్క రాజు నిర్వహించిన 10వ ఆధ్యాత్మిక, 4వ 24 గంటల మహాశివ సంకల్ప గాన స్వరాభిషేకం 25 గంటల పాటు కొనసాగి విజయవంతం అయింది. నక్క రాజును ఆధ్యాత్మిక ఉద్యమ కళాకారుడు అనే బిరుదుతో తెలంగాణ ఉద్యమాల రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ యం. కోదండరాం చేతుల మీదుగా టిజెఎస్ జిల్లా అధ్యక్షులు, బుగ్గారం విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి రచించిన ప్రత్యేక సన్మాన పత్రాన్ని నక్క రాజుకు అందజేసి ఘనంగా సన్మానించారు. మహా శివరాత్రి జాతరకు విచ్చేసిన ప్రముఖులు అందరూ నక్క రాజును అభినందిస్తూ, ప్రత్యేక సన్మానాలు చేసి ఆశీర్వదించారు. ఆలయంలో జరిగిన మహాశివరాత్రి జాతర ఉత్సవాలలో ఒగ్గు కళాకారుల విన్యాసాలు, శివభక్తుల పేట తల్లులు, శివదీక్షా స్వాములు శివ తాండవం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈనెల 16 గురువారం ఆయల ప్రాంగణంలో నూతనంగా సంజీవని ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. 17న శుక్రవారం కుంకుమార్చన, గీతా హవన యజ్ఞం, శనివారం కళ్యాణం, నక్క రాజు గాన స్వరాభిషేకం, రథోత్సవం ఇత్యాధి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు నంబివాసుదే వాచార్య ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



ప్రొ.కోదండరాం, డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చుక్క గంగారెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు మర్రిపెల్లి సత్యం, రెవెల్ల హరికృష్ణ, ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం, బుగ్గారం జెడ్పిటిసి బాధినేని రాజేంధర్, ఎంపిపి బాదినేని రాజమణి, వైస్ఎంపిపి జోగినిపల్లె సుచెందర్, బుగ్గారం సర్పంచ్ మూల సుమలత శ్రీనవాస్‌గౌడ్, ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణగౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, భక్తులుపాల్గొన్నారు.

## నేరాల చేధనే లక్ష్యంగా పని చేయాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయండి
### రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
### నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నేరాలు చేధనే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని జగిత్యాల ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిఎస్పీలు ,సిఐలు, ఎస్ఐలతో పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, ఎస్టీ, ఎస్సీ కేస్‌లపై పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తిచేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెష్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేస్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందన్నారు. నేరాలను నియంత్రణలో సిసి కెమరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సిసి కెమరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సిసి కెమెరాల పనితీరును ప్రతిరోజు చెక్ చేసుకోవాలని, పనిచేయాలని సిసి కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి, ప్రజలకు సత్వర న్యాయం చేయాలని సూచించారు. డయల్ 100 కాల్‌కి తక్షణమే స్పందించి సకాలంలో నేర జరిగిన ప్రదేశానికి చేరుకొని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్‌లో నూతనంగా లాంఛ్ చేసిన 2.0 అత్యాధునిక టెక్నాలజీతో తయారు చేయడం జరగిందని, కేసుకు సంబంధించిన వివరాలు ఏరోజుకు ఆ రోజు సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. వర్టికల్ వారిగా నిధులు నిర్వహించే అధికారులు సిబ్బంది వారు చేసే విధులు సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.



**రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి...**

జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏ విధమైన చర్యలు తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశానికి సంబంధిత అధికారులు కలిసి విజిట్ చేయాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రౌడీషీటర్స్ ,హిస్టరీ షీటర్స్‌లపై నిరంతర పర్యవేక్షణ....**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ అసాంఘీక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు ప్రకాష్, రవీంధ్రరెడ్డి, రవీంద్రకుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు రాజశేఖర్, రాజు, కిషోర్, రమణమూర్తి, లక్ష్మినారాయణ, కోటేశ్వర్, డిసిఆర్‌బి ఐటీ కోర్ ఇన్స్పెక్టర్‌లు మల్లయ్య, సరిలాల్, ఎస్ఐలు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలను చేపట్టాలని వినతి

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో దోమల బెడద నుంచి కాపాడాలని, నివారణ చర్యలను చేపట్టాలని కోరుతూ ముత్తారం ఎంపిడిఓకు గ్రామ కాంగ్రెస్ నాయకులు చిలివేరి లక్ష్మణ్ సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా దోమల బెడద ఎక్కువ ఉన్నందున నివారణకు ఫాగింగ్ చేయించాలని, దోమల మందు స్ప్రే చేయాలని, వార్డుల్లో బ్లీచింగ్ ఫౌడర్ చల్లించాలని ఈ వినతి పత్రం ద్వారా కోరారు.



మెటుపల్లి వార్త

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకు ంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతోపాటు మండలంలోని అమ్మక్కపేట, ఎర్రాపూర్, డబ్బా, వర్షకొండ, కోజన్‌కొత్తూర్, కేశాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, ఫకీర్ కొండాపూర్, తిమ్మాపూర్ తండా, తిమ్మాపూర్, గోధూర్ గ్రామాల్లో సిసి రోడ్డు, గ్రామ పంచాయితీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు అలాగే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నా రాజకీయ జీవితం ఇబ్రహీంపట్న మండల నుంచి జడ్పిటిసిగా ప్రారంభించి ఇప్పుడు ఈ స్థాయిలో ఉండడానికి కారణం ఇబ్రహీంపట్నం మండల



ప్రజలే కారణమని తెలిపారు. గ్రామాలాభివృద్ధి కోసం నిధులు మంజూరి పట్ల సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకరావడానికి కృషి చేస్తానన్నారు. మండలంలో బిటీ రోడ్లు కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రజలపై ఉందని, కెజివిల్ ట్రాక్టర్స్ బిటి రోడ్లపై తిరగడంతో రోడ్లు చెడిపోతున్నాయని ఇటి ట విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి, జట్పిటిసి కంటం భారతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు నేమూరి లత, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట్, సర్పంచ్‌లు సుద్దాల దివ్యవాణి జగన్, లింగంపల్లి గంగాధర్, శ్యామల తుకారాం, లక్షణ గంగాధర్, సాగర్, శ్రీనివాస్, నవ్యశ్రీ సత్యం, మనీషా ఆనంద్, హేమలత దేవేంధర్, మహేష్, పోశెట్టి, ఎంపిటిసిలు దేశెట్ట జీవన్, తిమ్మని రాములు, మమత రాజరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్లు బద్దం గోపి, బాస శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వాడితే చర్యలు

### -మున్సిపల్ ఇంచార్జి కమీషనర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మున్సి పల్ ఇంచార్జి కమీషనర్ రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని కిరాణ దుకాణాలలో, పలు హోటళ్ళపై మున్సి పల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు సోమవారం స్వాధీనం చేసుకుని రూ.4వేలు జరిమానా విధించారు. ఈ మేరకు మున్సి పల్ ఇంచార్జి కమీషనర్ మాట్లాడుతూ హోటల్ ్స నిర్వహించు యాజమానులు ప్లాస్టిక్ కవర్లలో శాఖాహారం కట్టించిన, ప్లాస్టిక్ కవర్లు వాడిన జరిమానా విధించి లైసెన్స్ రద్దు చేయబడునని తెలిపారు. అలాగే హోటల్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లు వాడినచో రూ.1000 నుండి 5000వరకు జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఇంచార్జి సానిటరి ఇన్స్ పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, పొన్నం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రికర్లలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక చొరవతో మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి ఇటీవల మంజూరైన రూ.7లక్షలతో బిఆర్‌ఎస్ మెట్‌పల్లి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి సిసి రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. గ్రామాభివృద్ధి ఎంతగానో కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండలాధ్యక్షుడు మెండె రమేష్, గడ్డం నర్స య్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని శైవక్షేత్రాల్లో జువ్వాడి ప్రత్యేక పూజలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని శైవ క్షేత్రాల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మల్లాపూర్ మండలం లోని పురాతన ప్రాశస్త్యం ఉన్న వేంపల్లి గ్రామం లోని శివాలయంలో జరిగిన జాతరలో పాల్గొని మూలవిరాట్ అయిన పరమేశ్వరురునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కుస్తాపూర్ గ్రామంలోని శివాలయంలో జరిగిన జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను జువ్వాడికి అందజేశారు. దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో జువ్వాడి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పోతు శేఖర్, నియోజకర్గ నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, గౌడ మండల పరిషత్ స్యులు మరిపెల్లి మల్లయ్య, మాజీ సర్పంచ్ జలపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి రాజోజు సదానందచారి, మల్లయ్య, వంశీ, సాయికిరణ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## 'సాయి' మందిరం ఆలయ హుండీ ఆవిష్కరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని శ్రీ సాయి దివ్య మందిరం ఆలయ హుండీ లెక్కింపు ఆలయ అధ్యక్షుడు బిజ్జారపు నవీన్ ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆరు నెలల కాలానికి రూ.26500 హుండీ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. హుండీ ఆదాయం అన్నదానం, తదితర వాటికి ఉపయోగించడం జరుగుతుందని అని అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు గంగుల బలరాం, పాలెపు సత్యంలు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి పంచాయతీ కో ఆప్షన్ సభ్యుని రాజీనామా

ముత్తారం, ప్రభాతవార్త.

ఖమ్మంపల్లి పంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు అల్లం శంకర్ తన పదవీకి రాజీనామా చేశారు. సోమవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక వర్గం సభ్యులు తమను గౌరవించడం లేదని, పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, పలు మార్లు అడిగినప్పటికీ మార్పు రాకపోవడంతో ఆయన ఆవేదన చెంది రాజీనామా చేసినట్లు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి చేయాల్సి న చోట చేయకుండా పాలక వర్గం తమ ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నందన తను రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.



## కొండగట్టు ఆలయానికి వరద కాలువ నీటి మళ్ళింపునకు పరిశీలన

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి శాశ్వత నీటి సమస్య తొలగించడానికి అవసరమైన నీటి వనరులను సమీకరించుకోవాలని ఇటీవల కొండగట్టుకు వచ్చిన సీఎం ఆదేశించడంతో అధికార యంత్రం కొండగట్టుకు నీటి మళ్ళింపునకై చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు ఇరిగేషన్ అధికారులు సోమవారం కొండగట్టు సమీపంలో గల సంతోనిలొద్ది, తుమ్మల చెరువులను పరిశీలన జరిపారు. వరద కాలువ నీటిని ఆయా నీటి లభ్యత గల ప్రాంతాలకు మళ్ళించి, అక్కడ నుండి కొండగట్టు పైకి నేటి సరఫరా కై అధికారులు పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ సుధాకర్ రెడ్డి, ఎస్ఈ అశోక్ కుమార్, ఈఈ సుధా కిరణ్, డిఈ తిరుపతి, ఏఈ అరుణ్ కుమార్, వెంకటేష్, మిషన్ భగీరథ ఏఈ హరి ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ దాది మహేష్ పాల్గొన్నారు.

## పెద్ద చెరువు మత్తడి పరిశీలన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ పెద్ద చెరువు మత్తడి, తూము గేట్లను ఇరిగేషన్ సంబంధిత సిబ్బంది సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తూము మరమ్మత్తులు, గేట్లకు, చెరువు కట్ట, మత్తడి మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్, చెరువు కమిటి అధ్యక్షుడు పసుల నర్స య్య, విడిసి అధ్యక్షుడు ముదం రమేష్, నాయకులు చౌట్‌పల్లి అంజయ్య, తుమ్మల రాజరెడ్డి, నేరేళ్ళ శ్రీనివాస్, అంబటి చంద్ర మోహన్, బండ శ్రీనివాస్, గుండవేణి రాజం, తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడు గ్రామ అంబేద్కర్ యూత్ కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



అంబేద్కర్ యూత్ విస్తృత స్థాయి సమావేశం మండలంలోని కమ్యూనిటీ భవనంలో సోమవారం జరిగింది. యూత్ నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా రత్న నాగరాజు, ఉపాధ్యక్షులుగా రత్న రాకేష్, కోశాధికారిగా చందు, 6 మంది కమిటీ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన పెద్దలకు, యూత్ కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు సమాజ సేవ చేయడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ పై ప్రజావాణి లో ఫిర్యాదు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం బలవంతపురం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 12 లో కొందరు వ్యక్తులు దాదాపు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమనకు పాల్పడ్డారని ఆరోపిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన నక్క అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు భూమి ఆక్రమణపై డిసెంబర్ 12న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికి ఇంత వరకు అధికారులు చర్యలు చేపట్టలేదని, సదరు భూమిలో అక్రమంగా షెడ్ నిర్మాణం చేపట్టారని, ఇప్పటికైనా కబ్జాదారుల కోరల్లో చిక్కిన ప్రభుత్వ భూమిని రక్షించాలని ఆయన ప్రజావాణిలో కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

# ప్రజల సంక్షేమమే బిజెపి లక్ష్యం

**- ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి**
**- బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి**

హుజూరాబాద్, ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పని చేస్తుందని బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు రాముల కుమార్ అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఆకాంక్షలు, ఆశయాల కోసం కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ కబంధ హస్తాల్లో బందీ అయ్యిందని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ రాచరిక,



నియంతృత్వ పోకడలతో తెలంగాణ సమాజం దిక్కు తోచని పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ప్రజత సంక్షేమాన్ని విస్మరించి, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని అన్నారు. డబుల్ బెడ్ రూం అంటూ పేదలకు సొంతింటి కలను దూరం చేశారని తెలిపారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో హామీలు ఇచ్చి వాటని నేటి వరకు కూడా అమలు చేయడం లేదన్నారు. మోడి ప్రభుత్వ పని తీరు దేశ ప్రజలకు, ప్రపంచ దేశాలకు కూడా అర్థమైందని, అందుకే దేశ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జీ రాసమల్ల వేణు, మండల ప్రధాన కార్యదర్శి పారిపెల్లి కొండాల్‌రెడ్డి, కార్నర్ మీటింగ్ కన్వీనర్ చిదురాల శ్రీనివాస్‌రెడ్డి, 55,56,57 బూత్‌ల అధ్యక్షులు గాలిబు కుమారస్వామి, ముద్రవేణి గాలయ్య, మంతెన వరదేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలీవరిని ఫిబ్రవరి 28లోగా పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలీవరిని ఫిబ్రవరి 28లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సంబంధిత మిల్లర్లను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సంబంధిత అధికారులతో, మిల్లర్లతో కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌కు సంబంధించి అందించిన వడ్లను రైస్ మిల్లర్లు నిర్దేశించిన సమయంలోగా మిల్లింగ్ చేసి సిఎంఆర్‌ఎఫ్‌ను అప్పజెప్పాల్సిన బాధ్యత ఉందని, లక్ష్యాల మేరకు పెండింగ్‌లో ఉన్న మిల్లర్లను వెంటనే మిల్లింగ్ చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ లక్ష్యాలకనుగుణ ంగా వేగంగా రైస్ అందించేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించాలని, యంత్రాలు బ్రేక్ డౌన్ అయితే వెంటనే మరమ్మత్తు చేయించాలని సూచించారు. రైస్ తరలింపునకు స్పేస్ సమస్య, హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని, ఏరియా ఎఫ్‌సిఐ మెనేజర్‌ను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రతి రోజు 24గంటల మిల్లింగ్ చేసి గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో రైస్ మిల్లు అందించే సిఎంఆర్ రైస్‌ను భద్ర పరిచేందుకు వీలుగా గోడౌన్లలో స్థలం ఏర్పాటు, హమాలీల కొరత లేకుండా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిసిఎస్ హైదరాబాద కార్యాలయం టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు ప్రభాకర్, లక్ష్మారెడ్డి, డిసిఎస్ఓ తోట వెంకటేష్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులున్నారు.

## సింగరేణి ఆర్జీ I జిఎంను సన్మానించిన అధికారులు, నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



2022-23 సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 1కు యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను 41 రోజుల ముందుగానే సాధించడం పట్ల జిఎం కల్వల నారాయణను అభినందిస్తూ ఆయన ఛాంబర్‌లో ఏరియా ఉన్నతాధికారులు, గుర్తింపు సంఘం టిబిజికెఎస్ నాయకులు, సిఎంఓఎఐ అధికారుల సంఘం వారు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, ఎస్టేట్ అధికారి బాలసుబ్రహ్మణ్యం, ఆడిట్ అధికారి రాజం, పర్చేస్ అధికారి శ్రీనివాస్, జిఎం కమిటీ మెంబర్స్ వడ్డెపల్లి శంకర్, పుట్ట రమేష్, జనగామ శ్రీనివాస్, శశగిరి, సిఎంఓఎఐ జనరల్ సెక్రటరీ డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మధు, జాయింట్ సెక్రటరీ అలీ, ట్రెజరర్ డి.శ్రావణ్ కుమార్, రాజశేఖర్, మురళీ పాల్గొన్నారు.

## కూలి మృతికి కాంట్రాక్టర్, ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు చేస్తున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన డాలు హన్నా శనివారం రాత్రి రాడ్డు బెండింగ్ పనులు దాస్ ఇంజనీరింగ్ కంపెనీ వద్ద చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుంచి కాలు జారి కింద పడి బలమైన గాయాల పాలయ్యి మృతి చెందడం బాధాకరమని సిపిఐ నాయకులు కె.కనకరాజ్, మద్దెల దినేష్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులలో పని చేస్తున్న కార్మికులకు సరైన పని ముట్లు ఇవ్వకుండా, భద్రత లేకుండా, సమయ పాలన లేకుండా ఇష్టానుసారంగా పనులు చేయిస్తూ, ఒత్తిడి గురి చేయడం, శ్రమదోపిడీ గురి చేస్తున్న కాంట్రాక్టర్‌పై ఈ ఘటనలో హత్య నేరం కింద కేసు నమోదు చేయాలని, కాంట్రాక్ట్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా చిన్న చిన్న వాటికి సిబ్బందికి మెమోలు ఇస్తున్న ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు చేసూ_ మృతి చెందిన కూలీ కుటుంబానికి ఏం న్యాయం చేశారని, ఎంత నష్టపరిహారం ఇప్పించారని వారు ప్రశ్నించారు. దీనికి పూరి_ బాధ్యత కాంట్రాక్టర్, ప్రిన్సిపల్ వహించాలని, మృతుని కుటుంబానికి 10లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ పక్షాన ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ విషయంపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళా_మని పేర్కొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో కాంట్రాక్ట్ డ్రైవర్ల నిరసన ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో క్యాంపర్, బోలేరో కాంట్రాక్ట్ డ్రైవర్ల వేతనాలు పెంచాలని సోమవారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గండి ప్రసాద్, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం మాట్లాడుతూ కాంట్రాక్ట్ డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో వెహికిల్స్ నడుపుతున్నారని, వారికి పని భద్రత లేదని, కార్మిక చట్టాలను అమలు చేయకుండా యాజమానులు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, సిగరేణి యాజమాన్యం చెల్లిస్తున్న డ్రైవర్ల జీతాలు మొత్తం డ్రైవర్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అగ్రిమెంట్ చేయించే బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని, లేని పక్షంలో నేటి నుంచి క్యాంపర్, బొలేరో డ్రైవర్స్ సమ్మెలోకి దిగుతారని హెచ్చరించారేఉ. ఈ కార్యక్రమంలో వమ మ్మద్ యాకుబ్, ఫిరోజ్ ఖాజా, జఫరుద్దీన్, యహగ్రవచారి, ఆనంద్, శేఖర్, యాసిన్, శ్రావణ్, రహీం తదితరులున్నారు.

## బాలికలకు అత్మరక్షణకు కుంగ్-పూ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బాలికల అత్మరక్షణకు కుంగ్-పూ నేర్చుకోవాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు అనురాధ అన్నారు.సోమవారం నేహ్రునగర్ పాఠశాలలో కుంగ్-పూ శిక్షణ తరగతులను ప్రధానోపాధ్యాయిరాలు అనురాధ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిరాలు మాట్లాడుతూ బాలికల అత్మరక్షణ కోరకు కుంగ్-పూ కరాటేలను నేర్చుకోవాలని అన్నారు.బాలికలు మానసికంగా శారీరకంగా దృడంగా ఎదగాలంటే శిక్షణ కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయని అన్నారు.పిల్లలో ఆత్మవిశ్వసాని పెంపోందించాడంతో పాటు భవిష్యత్తులో అనుకోకుండా ఎదురయ్యే సమస్యలను సమస్యలను ధైర్యంగా ఎదురొనే నైపుణ్యలను ఇప్పటి రెవయా అవకాశం ఏర్పాడు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్నాల శ్రీనివాస్, వ్యాయమ ఉపాధ్యాయిరాలు రజిత ,సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులో దాగి ఉన్న సృజన్మాతక శక్తి ని వెలికి తీయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యార్థులో దాగా ఉన్న సృజన్మాతక శక్తిని వెలికి తీయాడం కోసం టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ అన్నారు.ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ కరపత్రాలను శివనగర్ పాఠశాలలో అవిష్కరించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యనభ్యసించే సమయంలో టాలెంట్ టెస్ట్‌లు ఉన్నతికి ఉపయెగపడ్డాయని వారు గుర్తు చేశారు. విద్యార్థులు భాగా చదవి కుటుంబానికి దేశానికి ఉపయెగపడాలని,వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు పురుషోత్తం, ప్రధానోపాధ్యాయిలు పురుషోత్తం,ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్ తదితరులు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఇన్‌వెటర్ వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని నేహ్రునగర్ పాఠశాలకు లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఇన్‌వేటర్ సోమవారం ప్రధానోఫాధ్యాయిరాలు అనురాధకు అందజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాప్కిన్స్ దహనం చేసి పరికరాని అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జగన్ తెలిపారు.పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థినిలకు అవగాహన కల్గితుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శైలజ, అయప్ప రాము, బచ్చు భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునకు ప్రభుత్వం ఆర్థిక చేయూత

చందుర్తి, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దివ్యాంగ సోదరి, సోదరీమణులకు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ఆర్థిక పునరావాస పథకం 2022-23 కింద రాజన్న సిరిసిల్ల జిల్లాకు గాను 1150000 రూపాయలు విలువ గల 18 యూనిట్లను కేటాయించడం జరిగిందని చందుర్తి ఎంపిడివో రవీందర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 28 వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించబడతాయని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. ఆర్థిక పునరావాస పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి సదరం సర్టిఫికెట్ 40 శాతం అర్హత కలిగి ఉండాలని, 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంత వాసులకు 150000 లోపు, పట్టణ ప్రాంత వాసులకు 200000 లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలన్నారు. వార్షిక సంవత్సరానికి ఐదు సంవత్సరాల పూర్వం దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమశాఖ నుండి ఎలాంటి సబ్సీడీ లోన్ లబ్ధి పొంది ఉండకూ దదన్నారు. సర్టిఫికెట్, నూతన ఆదాయ ధృవీకరణ పనరతం, నివాస ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, వయస్సు ధృవీకరణ పత్రం, విద్యార్హత కలిగిన విద్యార్హత ధృవీకరణ పత్రం, శిక్షణ పొందిన ధృశీకరణ పత్రం, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు 3, లీగల్ గార్డియన్ షిప్ ధృవీకరణ పత్రం సమర్పించాలని, ఇతర వివరాలకు సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమీకృత సంక్షేమ అధికారి జి-33లో సంప్రదించాలన్నారు.

## నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ సెల్ చైర్మన్‌గా ఎండి సలీం పాషా

జమ్మికుంట, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ సెల్ చైర్మన్‌గా ఎండి. సలీం పాషాను నియమించారు. రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సోహెల్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు



మహమ్మద్ తాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎండి. సలీం పాషా మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో నన్ను నియమించి నా నియామకానికి సహకరించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ కి, మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు, నియోజకవర్గంలోని అన్నికాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు నియోజకవర్గంలోని ముస్లీం మైనార్టీలను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని ముస్లీం మైనార్టీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎలక్ట్రికల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఎలక్ట్రికల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షులుగా కముటాల రవీందర్, కార్యదర్శిగా మహమ్మద్ హుస్సాం ఉద్దీన్, కోశాధికారిగా గుండేటి రాజేష్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన రవీందర్ మాట్లాడుతూ యువత ఉపాది లక్ష్యం, వ్యాపార నియంత్రణ, స్థానిక వ్యాపారుల అభివృద్ధి కోసం యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆదివారం వ్యాపార సముదాయాలు సెలవు పాటించడం, కస్టమర్కు కొటేషన్ ఇవ్వకపోవడం, ధరల నియంత్రణ, యూనియన్ అనుమతి లేనిది ఏ కొత్త షాపు తెరకూడదని తీర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపాధి,పునరావాస పథకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : దివ్యాంగుల ఆర్థిక స్వలాంబన పొంది ఇతరుల వలె సాధారణ జీవనం గడపడానికి వ్యవసాయ,అనుబంధ పరిశ్రమలు సేవా వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాధి పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగుల ఉపాధి,పునరావాస పథకం ప్రవేశపెట్టింది.ఈపథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూ.50 వేలు,సబ్సిడీ,బ్యాంకు లింకేజి ద్వారా రూ.1 లక్ష యూనిట్‌కి రూ.80 వేలు సబ్సిడీ,రూ.2 లక్షల యూనిట్‌కి రూ.1.40 లక్షలు సబ్సిడీ,రూ.3 లక్షల యూనిట్‌కి రూ.1.80 సబ్సిడీ అందుబాటులో ఉన్నాయి.2022-23 ఆర్థిక సంవత్సరమునకు ఈ పథకం కింద జగిత్యాల జిల్లాకు 26 యూనిట్ల ద్వారా రూ.15.5 లక్షల సబ్సిడీ మంజూరు చేయడం జరిగింది.2022-23 సంవత్సరానికి లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతున్నది.అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.కావున ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత వెబ్‌సైట్‌నందు తేది 16.02.2023 నుండి 28.02.2023 వరకు ధరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## కోరుట్ల సీఐగా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా మద్దినేని ప్రవీణ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సీఐ రాజశేఖర్‌రాజు జగిత్యాల ఎస్‌బీ సీఐగా బదిలీపై వెళ్లగా, బైంసా టౌన్ సీఐగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ కోరుట్లకు బదిలీపై వచ్చారు. కోరుట్ల సీఐ బాధ్యతలు తీసుకున్న ప్రవీణ్‌కుమార్‌కు ఎస్సై సతీష్‌తో పాటూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వంతడుపులలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ దిలీప్‌రెడ్డి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఇల్లందకుంట మండలంలోని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం వంతడుపుల గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కంది దిలీప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 126 మందికి పరీక్షలు నిర్వహించి 42 మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, పంచాయితీ సెక్రటరి స్వప్న, కారోబార్ ఓదెలు, ఆప్తోమెస్టిస్ట్ రాజు, డీఈఓ రవికిరణ్, ఏఎన్ఎంలు రోజ, స్వప్న, ఆశాలు సుమలత, భాగ్య, వనమాల, హెల్త్ అసిస్టెంట్ అజీజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ కొని ఒకరు మృతి

### మరో నలుగురికి తీవ్ర గాయాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని రంగపేట ఎక్స్‌రోడ్డు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో దాంసాని అశోక్‌రెడ్డి(36)మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈదులగట్టపెల్లి గ్రామానికి చెందిన దాంసాని అశోక్‌రెడ్డి అతని స్నేహితుడు మీసా హరీష్ ఇద్దరు బైక్‌పై కెళ్లేదు గ్రామానికి పని నిమిత్తం వెళ్లి తిరిగి మానకొండూర్ వైపుగా రంగపేట ఎక్స్ రోడ్డు వద్ద వెలుతుండగా విశాల్(వరంగల్), అంజి(ఆదివారంపల్లి), శ్రీరామ్(పచ్చునూర్) అనే ముగ్గురు యువకులు పచ్చునూర్ వైపు నుండి బైక్‌పై ముగ్గురు మానకొండూర్ వైపు వెళ్తుండగా రెండు బైకులు ఢీ కొనడంతో తీవ్రగాయాలై అశోక్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. మీసా హరీష్, మరో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108వాహనంలో కరీంనగర్ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. అశోక్‌రెడ్డి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య నిరోషా, కుమారుడు, కూతురు ఉన్నారు. ఒకే బైక్‌పై ముగ్గురు మైనర్ పిల్లలు అతివేగంతో బైక్ నడపడంతోనే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

## మొగిళిపాలెం యువకునికి ఘన సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం మొగిళిపాలెం గ్రామానికి చెందిన మైలారం శివాజీ అనే యువకుడు అగ్నిపథ్ ఉద్యోగంలో ఎంపికైన సందర్భంగా సోమవారం గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన వారు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సుగర్తి జగదీశ్వరాచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డిలు మాట్లాడుతూ..... గ్రామాల్లోని యువత చెడుదారులు పట్టకుండా రక్షక దళాల్లో చేరి దేశ సేవకు సిద్ధం కావాలని కోరారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి ఉద్యోగాలు సాధించి పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. శివాజీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని, యువతకు వారు పిలుపునిచ్చారు. తమ గ్రామస్తుడు అగ్నిపథ్‌లో ఎంపిక కావడం సంతోషంగా ఉందంటూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. శివాజీ తల్లి కవిత ను కూడా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎర్రోజు లక్ష్మణ్, ఎల్కపల్లి స్వామి, చిన్నబోయిన రవి, వర్కోలు మొండయ్య, మాడ్గుల శ్రీనివాస్ రెడ్డి, నాంపల్లి హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నేరడిగొండ ఎంపీపీ

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నూతన తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ క్యాలెండర్లను సోమవారం ఎంపీపీ రాథోడ్ సజన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లకావత్ రమేష్, ఉపాధ్యక్షులు అజయ్ రాథోడ్, జాదవ్ రామారావు, నేరడిగొండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివారెడ్డి, లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జాదవ్ మహేందర్, మాజీ ఎంపీపీ నారాయణ, నేరడిగొండ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొప్పుల ప్రమోద్, గౌరవాధ్యక్షులు ఫయ్యద్దీన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## చందుర్తి శివారులో కారు బోల్తా ఇద్దరికి గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో మోత్కురావుపేట రహదారిలో సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ కారు బోల్తా పడిన సంఘటనలో ప్రసాద్‌తో పాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఇద్దరు వ్యక్తులు కారులో చందుర్తి ఊరు బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా కారు అదుపుతప్పి పొలంలోకి దూసుకు వెళ్ళింది. ఇందులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## పల్లె ప్రగతి - పారిశుద్ధ్యంపై శిక్షణ కార్యక్రమం

చొప్పదండి ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 20 నుండి 22 వరకు చొప్పదండి



మండల పరిషత్ కార్యాలయంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో పారిశుద్ధ్యంపై ఎంపిపి చిలుక రవీందర్ శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షతన వహించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమాలు విజయవంతం చేయడానికి ఇట్టి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సర్పంచ్‌లకు, పంచాయితి కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్‌లకు, విఒఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. శిక్షణలో భాగంగా మరుగుదొడ్ల సుస్థిర వాడకం, చెత్త చెదారం సక్రమ నిర్వహణ, మురికి నీటి నిర్వహణపై వివరంగా శిక్షణ అందించారు. 21న గ్రామ సందర్శనలో భాగంగా మండలంలోని సాంబయ్యపల్లి గ్రామాన్ని శిక్షణ తీసుకునేవారు సందర్శించిగ్రామంలో పారిశుద్య ప్రణాళిక తయారు చేస్తారని అన్నారు. ఈ శిక్షణను స్వచ్ఛభారత్ జిల్లా కో ఆర్డినేటర్లు టి. రమేష్, కే. వేణుప్రసాద్, కె. సురేందర్, కె. శ్రీదర్‌లు, మాస్టర్ ట్రైనర్స్ గా శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటెటర్ తాళ్ల వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, ఎపిఎం, ఎపిఒ, అంగన్‌వాడి సూపర్‌వైజర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, విఒఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసైన్డ్ భూముల్లో మట్టి తీస్తే కఠిన చర్యలు

**" వార్త " కథనానికి స్పందన**

**-నాగారంలో జేసీబీ, రెండు ట్రాక్టర్ల పట్టివేత**

**- తహసీల్దార్ నరేందర్**

కోనరావుపేట,ప్రభాతవార్త





ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నరేందర్ హెచ్చరించారు. సోమవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని పొట్టి,పెద్ద గుట్ట ప్రాంతంలో ఉన్న ఆసైన్డ్ భూములను ఆయన పరిశీలించారు. సోమవారం " వార్త " దినపత్రికలో ప్రచురితమైనా ' ఆసైన్డ్ భూములు..మట్టి వ్యాపారాలు ' అనే శీర్షికకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు తహసీల్దార్ నరేందర్ మట్టిని తీసిన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారంలో ఉన్న ప్రభుత్వ భూముల నుంచి ఎవరైనా మట్టిని తీసిన, ప్రయత్నం చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా కొత్త చెరువు ప్రాంతంలో అనుమతులు లేకుండా మట్టిని తీస్తున్న జేసీబీ,రెండు ట్రాక్టర్లను పట్టుకోని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ బాస లావణ్య, నాయకులు సురేందర్‌రావు, బాస శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికై రూ.1,11,116 విరాళం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ ం కోసం హైదరాబాద్‌లోని బల్కంపేట ఎస్ఆర్ నగర్‌కు చెందిన కొత్తపల్లి మధూకర్ గౌడ్ రూ.1,11,116 విరాళంగా అందజేశారు. ఈ మేరకు సోమవారం ఆయల కమిటీ వారికి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు కొత్తపల్లి మధూకర్ గౌడ్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య, మాజీ ఎంపిటిసి బడారి సుధాకర్, తీర్థాల స్వామి, తీర్థాల మల్లయ్య, తీర్థాల విజయ్‌కుమార్, బగ్గని శ్రీనివాస్, పెట్టెం నారాయణ, ఉగ్గె మొగిలి, తన్నీరు రాజేశం, పెట్టెం లింగయ్య తదితరులున్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం నిరంతరం కృషి

**- పేదవిద్యార్థులకు అండగా పుట్ట లింగమ ట్రస్టు**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త




మంథని నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించటానికి స్థానికంగా ఉద్యోగ అవకాశాల కల్పనకు పుట్ట లింగమ్మట్రస్టు ద్వార అన్నివిధాలుగా అండగా ఉంటామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లొ పుట్ట లింగమ్మట్రస్టు ఆధ్వర ంలో నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్బ ంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాఉతూ ఉపాధికోసం పట్టణాలకు పరుగులు పెట్టకుండా స్థానికంగా ఉద్యోగావకాశాలను చూపించే విధంగా జాబ్ మేళాను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంథని నియోజకవర ంలోని మారుమూల ప్రాంతంలోని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషిచేస్తున్నానని ఆయన అన్నారు. ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాల కోసం కృషిచేసి నిరుద్యోగులుగా ఉంటున్నారని ఉన్నత విద్య చదివిన వారు వారి విద్యార్హతకు తగినట్లుగా ఉద్యోగ ఎంపికను చేసుకోవాలన్నారు. మంథని ప్రాంతంలోని నిరుద్యోగుల కలలను సాకారం చేయాలనే తపనతో 52బహుళజాతీ కంపెనీల సహాకారంతో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో జాబ్‌మేళాను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఉద్యోగం విషయంలో నిరుద్యోగి ఎక్కడ ఉద్యోగం వచ్చినా వేతనం ఎంత ఉన్న జాబ్ చేయటానికి సిద్ధంగా ఉండాలన్నారు. మంథని ప్రాంత నిరుద్యోగికి వారి కాళ్లపైన వారు నిలబడే విధంగా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామన్నారు. 10 సంవత్సరాల క్రిందటే తనతల్లి పేరుతో ట్రస్టు ప్రారంభించి పేదలకు సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు మద్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఉద్యోగం సంపాదించిన వారు ప్రతినెల ట్రస్టుకు ఒక రూపాయి విరాళంగా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహార్షిణి, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ ఎక్కటి కొత్త శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, కనవేన శ్రీనివాస్, ఆరెపల్లి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**జాబ్‌మేళాకు విశేషస్పందన 1052 మంది నిరుద్యోగుల ఎంపిక**

పుట్టలింగమ్మ ట్రస్టు ఆధ ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళా కార్యక్రమంలో మంథని నియోజకవర్గం నుండి 1800 మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారిలో 1052మంది నిరుద్యోగులు ఎంపికైనట్లు నిర్వా హకులు తెలిపారు. ఎంపికైన నిరుద్యోగులకు రూ.15వేల నుండి రూ.40వేల వరకు వేతనంతో ఉంటారని వారు తెలిపారు. ఈ జాబ్‌మేళాలను దాదాపు 47 బహుళజాతీ కంపెనీలు పాల్గొని నిరుద్యోగుల విద్యార్హతను ఆదారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. కాగా ఎంపికైన నిరుద్యోగులకు జడ్పీ చైర్మన్ పుట్ట మధు నియామాక పత్రాలను అందించారు. జడ్పీచైర్మన్ పుట్ట మధు మాట్లా డుతూ జాబ్‌మేళాలో ఉద్యోగం సాధించిన వారు నేరుగా వెళ్లి జాయిన్ కావాల న్నారు. వచ్చిన అవకాశాన్ని జారవి డుచుకోవద్దన్నారు. ఈ సందర్భంగా జాబ్‌మేళాలో పాల్గొన్నవివిధ కంపెనీల హెచ్ఆర్‌లను ట్రస్టు ద్వార సన్మానించారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

**ఇష్టా రాజ్యాంగ పోలీసుల పనితీరు**

**బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ వ్యవస్థ విఫలం**

**లాకప్డెత్ నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**నిష్పక్షపాత విచారణ కోసం సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ చేపట్టాలి**

**బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని బాధితులకు పోలీసుల వ్యవస్థ ఎలాంటి న్యాయం చేయకపోవడం విడ్డూరంగా ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పాలన పారదర్శకంగా సాగుతుందని భావిస్తే అందుకు భిన్నంగా పోలీసుల అదుపులో పాలన సాగుతోందని ఎమ్మెల్సీ అన్నారు.చట్టసభల్లో ప్రజా సమస్యలపై నిలదీస్తే,ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే మైక్‌కట్ చేస్తున్నారని,ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల దగ్గరికి వెళ్తామంటే పోలీసుల అనుమతి నిరాకరిస్తున్నా రన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడితేనే మనుగడ సాగే దుస్థితి నెలకొందన్నారు. మహబూ బాబాద్‌లో వైఎస్ఆర్టీపి అధినేత్రి షర్మిల హైకోర్టు నుండి అనుమతి పొందినా కూడా కేవలం స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాట్లాడారనే నెపంతో అరెస్టు చేయడం దారుణం అని అన్నారు.పోలీసుల చర్యలను ప్రజా స్వామ్య వాదులు ఖండించాలన్నారు.నేర విచారణలో సాంకేతిక ఆధునిక విజ్ఞానం అందు బాటులో ఉన్నప్పటికి మెదక్లు ఖదీన్ ఖాన్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించడం మానవ హక్కుల ఉల్లంఘననేన్నారు.సుప్రీంకోర్టు ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిసి కెమరాలు ఏర్పాటు చేసి సిసి కెమరాల నిఘాలోననే విచారణ చేపట్టాలని తీర్పు చెప్పిన అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఖదీర్ ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకునేటప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడని,అతని మృతి అనంతరం పోస్ట్‌మార్టం రిపోర్టులో కీడ్నీలు దెబ్బతిన్నాయని స్పష్టంగా తేలిందన్నారు.పోలీసులు నేర విచారణ పేరుతో ఐదు రోజులుగా లాక్‌అప్‌లో ఉంచుకొని తప్పునీ కప్పిపుచ్చుకునేందుకు తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారని ధ్వజమెత్తారు.లాకఫ్ డెత్‌కు కారణమైన పోలీసులను శాఖ పరమైన చర్యలు తీసుకోవడంపై డిజిపిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు.కేవలం శాఖ పరమైన చర్యలే కాకుండా ఖదీర్‌ఖాన్ మృతికి కారణమైన పోలీసులపై 302 ఐపిసి పార్ట్ 2 కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీసుల చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారనడానికి సప్షెన్షన్ కూడా ఒక ఆధారమన్నారు.తక్షణమే పోలీసులపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో చేపడితేనే విచారణ నిష్పక్షపాతంగా కొనసాగుతుందన్నారు.బాధిత కుటుంబ సభ్యులకు రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేసు నమోదు చేయాలన్నారు.రాష్ట్రంలో ఒకే రకమైన కేసులో పోలీసులు రెండు విధాలుగా వ్యవహరిస్తున్న తీరును ఎమ్మెల్సీ తప్పు బట్టారు. ఖదీర్‌ఖాన్ విషయంలో పోలీసులు ఎటువంటి ఆధారాలు లేనప్పటికి విచారణ పేరుతో ఐదు రోజులు లాకప్‌లో నిర్బంధించారని ఎమ్మెల్సీ ఆరోపించారు.జగిత్యాల రూరల్ మండలం నర్సింగా పూర్‌లో ముగ్గురు మృతి చెందడానికి కారణమైన వ్యక్తిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. సూసైడ్ నోట్ పేరు ఉన్న,ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదు చేసినా నిందుతుడిని అదుపులోకి తీసుకో లేదన్నారు. సాక్షాలు సేకరిస్తున్నామంటూ పోలీసులు తాత్సారం చేస్తున్నారన్నారు. ముగ్గురు మృతి కారణమై న్యాయవాద వృత్తికేఉ కళంకం తెచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టకపోవడం దారుణమన్నారు.పోలీసులను ప్రశ్నించేవారు ఎవరూ లేరన్నట్టుగా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ముగ్గురు మృతి కారణమైన వ్యక్తి కేసులో సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ చేపడితే తప్ప నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందనే నమ్మకం లేదన్నారు.ఖదీర్‌ఖాన్ మృతి కేసులో విచారణ నిష్పక్షపాతంగా జరిగేలా ముఖ్యమంత్రి కెసిఆర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని అన్నారు.డిజిపి తక్షణమే కేసు నమోదు చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.సమావేశంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్,గుంటి జగదీశ్వర్,చల్లా రాధాకిషన్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కచ్చూ హరీష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,మహిపాల్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



రాష్ట్రంలో 204 మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని,విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఖిలగడ్డ వారి ఆధ్వర్యంలో సోమవారం 2023 సంవత్సర క్యాలెండర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రూ.2.13 లక్షల మంది ఆడ బిడ్డలకు షాదిముబారక్ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 204 మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని,జిల్లాలో 5 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు,కాలేజి ఉండగా 3200 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కో విద్యార్థిపై రూ.1 లక్షపైగా నిధులు కేటాయి స్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్ అందిస్తూ విదేశి విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కుల,మత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తు న్నామని అన్నారు. రాష్ట్రంలో 1000 కి పైగా గురుకులాల ఏర్పాటు చేసుకు న్నామని,దేశంలో ఎక్కడ లేని విధ్య అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.25 లక్షల మందికి,గురుకులాల్లో 8 లక్షల మందికి సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని అన్నారు.గురుకుల విద్యార్థులకు క్రీడా,ఎంసెట్, ఆర్మీ,ఎయిర్‌ఫోర్స్ లలో పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని అన్నారు.గతంలో మైనార్టీలను ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ చేతల ప్రభుత్వం అని మాటల ప్రభుత్వం కాదని చెప్పారు.అభివృద్ధిని ప్రతి పక్షాలు కళ్లతో చూడాలని అన్నారు.మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజిలలో అడ్మిషన్‌లు ప్రారంభం అయ్యాయని,అడ్మిషన్‌లలో విద్యార్థుల డిమాండ్‌నీ,పోటీనీ బట్టి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుని అర్థం చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్,ఆర్ఎల్‌సి సయీద్ హమీద్, ప్రిన్సిపల్ రాజేంధర్,కౌన్సిలర్ క్యాదాసు నవీన్,కో ఆప్షన్ శ్రీనివాస్,వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి,సర్పంచ్ వెంకటేష్,నాయకులు రంగు మహేష్,కుడుకాల లక్ష్మణ్,బెజ్జంకి లక్ష్మణ్, హరీష్,మోహన్‌రెడ్డి,వార్డెన్ ముఖీం, డిఈవో నాజీం,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి

**- హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,**

**-పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ లు అన్నారు. బిజెపి జమ్మికుంట పట్టణంలో సోమవారం ప్రజాగోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ ఇటికాల స్వరూప అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధిగా హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ....... బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థలు కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామంలో ఎల్ఈడి లైట్లు, సిసి రోడ్లు, రైతు నివేదికలు, వైకుంఠదామాలు లాంటి అభివృద్ధి పనులను కేంద్రం నిధుల వల్లే ఏర్పాటు అవుతున్న విషయం అందరికి తెలిసిందేనని పేర్కొన్నారు. కరోనా విపత్తు సమయాల్లో పేదలు ఎవరు ఆకలితో అలమట్టించోద్దని మూడేళ్ళుగా పేదలకు ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రతి వ్యక్తికి ఐదు కిలోలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... తొమ్మిదేళ్ళుగా తెలంగాణ రాష్టంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ అవినీతి కుటుంబ పాలన సాగుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులుస్తున్నప్పటికి ఏమి ఇవ్వడం లేదని ప్రజల్లో విషం నింపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో మాత్రమే అభివృద్ధి పనులుచేస్తూ స్వార్ధపూరిత రాజకీయాలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని తెలిపారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ అవినీతి కుటుంబ పాలన సాగుతుందని, కుటుంబ పాలనకు బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సట్ల సునీల్, 182 బూత్ అధ్యక్షులు గట్టు రాకేష్, 170 బూత్ అధ్యక్షులు మనుగోడు వెంకన్న, 188 అధ్యక్షులు దాట్ల కుమారస్వామి, 29 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇండ్ల నిర్మాణాలపై తనిఖీలు

**తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



గత కొన్ని నెలల నుండి తొర్రూరు మున్సిపలిటీ పరిధిలో నిర్మాణాలు అవుతున్న ఇండ్లను మున్సిపల్ అధికారులు పరిశీలిం చడం జరుగుతుందని కమీషనర్ సింగారపు కుమార్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిది లోని ఇండ్ల నిర్మాణం చేస్తున్న యాజమనులకు సంబందించిన నోటీస్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపల్ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రంజిత్, సునిల్,రంజిత్,రాజు తదితరులు ఉన్నారు.

# బొడ్రాయి పండుగకు ఆర్థిక సహాయం

**నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని సౌళ్ళతండా గ్రామ పంచాయతీ బొడ్రాయి పండుగను పురష్కరించుకుని తన వంతు సహాయంగా రూ.20వేల 116 చెక్కును అందచేసినట్లు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, డాక్టర్ మురళినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న నాయక్, మైబు నాయక్, వార్డు సభ్యులు రాములు, రాజశేఖర్, నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, బండి గుట్టయ్యలతోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధరలకే విక్రయించాలి : ఎంఏఓ

**నర్సింహులపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే యూరియాను రైతులకు విక్రయించాలని స్థానిక ఎంఏఓ రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనేఇ ఫర్టీలైజర్లు, పెస్టీసైడ్సు దుఖానాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....దుఖానదారులు నిల్వలను ధరల పట్టికలపై ఉంచాలన్నారు.దుఖానాల్లో కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగ్గా బిల్లులు ఇవ్వాలని, నిబంధనలు పాటించని వారపై చట్టరీత్య చర్యలు తీసుకోబడుతుందన్నారు.

# 4న కాన్షిరామ్ విగ్రహావిష్కరణ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



మార్చి 4న కాన్షి రామ్ విగ్రహా విష్కరణ పెద్దపల్లిలో జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి కాన్షి రామ్ విగ్ సోదరి శ్రీమతి స్వరన్‌కౌర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు , చింతకుంట విజయరమణారావులను వారి స్వగ్రుహాలలో బొంకూరి సురేందర్ కలిసి కరపత్రం, ఆహ్వాన పత్రికను అందజేశారు. సుల్తానాబాద్ జడ్పీటీసీ వినుపాల స్వరూపరాణిప్రకాష్‌రావులకు కూడా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, బిరుదు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అధ్యాపకుడికి డాక్టరేట్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీ ఎన్ ఈ) విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న ఖాజా జియోవుద్ధిన్ రాజస్థాన్‌లోని సంగం విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. మల్టి మోడల్ బయోమెట్రిక్ రికగ్నిషన్ విత్ ఆప్టిమల్ ఫీచర్ సెలెక్షన్ అండ్ క్లాసిఫికేషన్ అనే అంశంపై జియోవుద్ధిన్ పరిశోధన చేశారు. ఈ మేరకు యూనివర్సిటి డాక్టరేట్ ప్రధానం చేసింది. కళాశాలలో ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అధ్యాపకుడు జియోవుద్ధిన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మారుతున్న కాలానికి, ప్రపంచంలో వస్తున్న నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేలా అధ్యాపకులు పరిశోధన చేయాలని, వాటి ఫలాలు విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్, డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... మరింత ఉత్సాహంతో సీఎస్‌ఈ విద్యార్థులకు విద్య బోధన చేస్తూ విద్యార్థుల ప్రతిభకు తోడ్పాడాలని ఆకాంక్షించారు. అనంతరం జియోవుద్ధిన్‌ను చైర్మన్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ప్రసాద్ రాజు, ఫార్మసీ కళాశాల డాక్టర్ రామనర్సింహా రెడ్డి, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ అప్పారావు అభినందించారు. పాలనాధికారి పారువెల్ల రామారావు, ఇతర డిపార్ట్‌మెంట్ల హెచ్‌వోడిలు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐసిసి కమిటీలో బల్మూరికి దక్కిన చోటు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ను ఏఐసిసి కార్యవర్గంలో చోటు దక్కింది. బల్మూరి వెంకట్ ప్రతిభను గుర్తించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బల్మూరి వెంకట్ ను ఏఐసిసి కార్యవర్గ సభ్యునిగా నియమించారు. నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలపై స్పందిస్తూ నిరంతరం సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తున్న బల్మూరి వెంకట్ నియామకం పట్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**దంతాలపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త**

కొంతమంది ఎరువుల దుకా ణాల యజమానులు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయాలు జరుపుతున్నారని అలాంటివారిపై శాఖపరమైన చర్యలు తీసుకోక తప్పదని మం డల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి కుమార్ అన్నారు. సోమ వారం మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజులుగా మండలకేంద్రంలో ఎరువుల దాకాణాలలో రైతులకు యూరియా మందు కొనుగోలు చేస్తే ఇతర మందులు ఇస్తామని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అలాంటివి రుజువైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అధికారులు భరత్, దీక్షిత్, శిరీష తదితరులు ఉన్నారు.

# బిఎస్పీ జిల్లాసమీక్ష సమావేశం విజయవంతం చేయాలి

## బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్



మానకొండూర్, ప్రభాతవార్త :

ఈనెల 23న బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా సమీక్ష సమావేశం రేకుర్తిలోని సాయిమహాలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్ పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని వెల్ది, రంగపేట గ్రామాల సెక్టార్ నూతన కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అక్కి బాలకిషన్ పాల్గొని మాట్లాడుతూ బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి సమీక్షసమావేశంలో ప్రతికార్యకర్త అభిమానులు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి బిఎస్పి కోఆర్డినేటర్ రాంజిగౌతమ్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారని తెలిపారు. బిఎస్పి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బహుజనులను అనిచివేస్తూ కేవలం వారిని గొర్రెల చూస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 27శాతం నుండి 52శాతం వరకు రిజర్వేషన్ పెంచి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాబోయేరోజుల్లో ప్రజల ఆధరణతో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో ఆధికారం లోకి రాబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమే రోజులు వస్తున్నాయని అన్నారు. ముందుగా వెల్ది సెక్టార్ అధ్యక్షుడు రుద్రారం ప్రశాంత్, రంగపేట రెండు బూతుల అధ్యక్షులుగా పెరుక వంశీ, రుద్రారం సాయి, కార్యదర్శిగా రుద్రవరం అజయ్, బొంకురి విష్ణు, గోనె రాజేందర్, పేరుక పోషమల్లు, గోనె హరీష్, రుద్రారం అన్వేష్, బోంకురి రాజేష్, తాండ్ర అనిల్, రుద్రారం లక్ష్మణ్, రుద్రారం గణేష్, రుద్రారం విష్ణు, రుద్రారం శివ, బివిఎఫ్ కన్వీనర్లుగా రుద్రారం మహేష్, రుద్రారం వినయ్‌వర్మ, నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి కుమ్మరి సంపత్, సీనియర్ నాయకుడు అరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఈ శ్రమ్ కార్డులను పంపిణి చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని 7వ వార్డు కౌన్సిల్ పరిధికి చెందిన కొంతమంది లబ్దిదారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఈ శ్రమ్ కార్డులను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసంఘటిత రంగానికి చెందిన కార్మికుల ప్రయోజనాల కోసం ఒక నవల పథకం అయిన ఈ శ్రమ్ కార్డు ప్రయోజనాల గురించి సమావేశానికి వచ్చిన వారికి వివరించారు. అసంఘటిత కార్మికులు ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిష్టర్ చేసుకోవచ్చని అన్నారు. పేరు నమోదు చేసుకున్న వారికి పలు రకాల ప్రయోజనాలు లభిస్తాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. తాజాగా అసంఘటిత రంగ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం వల్ల రెండు లక్షల ఉచిత ప్రమాదబీమా లభిస్తుందని అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు వస్తాయని అన్నారు.ఒకవేళ ప్రమాదంలో అంగవైకల్యం సంబవిస్తే లక్ష రూపాయలు అందిస్తారని తెలిపారు. ఇది పూర్తిగా ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుర్రం మంగ నందిరెడ్డి, గుర్రం హన్మంతరెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణమునకు విరాళం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంనకు కీ.శే. గంగం శంకర్‌రెడ్డి జ్ఞాపకర్థం బార్య అనంతవ్వ కుమారుడు గంగం సత్యనారాయణ రెడ్డి మమత దంపతులు 1,11,116 రూపాయల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఆలయ నిర్మాణం కువిరాళం అందజేసిన కుటుంబ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నిర్మాణం చేసే శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణంనకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేసి ఆలయ నిర్మాణమునకు సహకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్, వెల్మ జగన్ రెడ్డి, ఎవన్ రెడ్డి, సతీష్ రెడ్డిలు తదితరులు పాల్గోన్నారు.

## భోజనం వడ్డించే పాత్రల అందజేత



కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బిఆర్ఎస్ గుండారం గ్రామ శాఖ అధ్యక్షులు దండె కిషన్ తన కుమార్తె దండె శ్రీ వర్ష పేరు మీద 1500 రూపాయల విలువైన భోజనం వడ్డించే పాత్రలు కళాశాల ప్రిన్సిపాల్ సునందకు సోమవారం అందజేశారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భోజనాలు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సమకూరుస్తుండగా, విద్యార్థులకు వడ్డించేందుకు పాత్రలు లేకపోవడంతో వాటిని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాసకొండ రవి, గడప క్రిష్ణమూర్తి తదితరులున్నారు.

## ఈనెల 26 ముస్కుల రాంరెడ్డికి ఎక్సలెన్సిఎక్స్ స్టూడెంట్ అవార్డు బహుకరణ

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతానికి చెందిన ముస్కుల రాంరెడ్డి వ్యాపారవేత్తగా హైదరాబాద్‌లో స్థిరపడగా ఆయన మంథని ప్రాంతానికి చేసిన సేవలకు గుర్తుగా ఈనెల 26న హైదరాబాద్‌లో అతనికి ఎక్సలెన్సీ ఎక్స్ స్టూడెంట్ అవార్డును అందజేయనున్నట్లు మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రభుత్వ హైస్కూల్‌లో 1969 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన ముస్కుల రాంరెడ్డి మంథని ప్రాంత విద్యాభివృద్ధి ఎనలేని కృషిచేశాడని ఆయన అన్నారు. అదేవిధంగా త్వరలో మంథనిలో నిర్వహించబోయే విద్యా మహాసభల సన్నాహాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శ్రీనివాస్, మారుపాక రాజేందర్, తనుగుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

### - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

దళితులకు ఉచిత విద్యుత్ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, 342 జీవోను సవరించి 101 యూనిట్ల నుంచి 300 యూనిట్లకు పెంచి ప్రతిదళిత కుటుంబానికి ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా విద్యుత్ అధికారి ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ సుదర్శన్‌కు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం సమర్పించారు. జిల్లాలో 342 జీవో ప్రకారం అమలవుతున్న 101 యూనిట్లు వాడుకున్న లబ్ధిదారుల వివరాలను స్థానిక ఎఇ కార్యాలయాల్లో నోటీసు బోర్డుపై పెట్టాలని, జిల్లా వ్యాప్తంగా కరెంట్ మీటర్ల ఈ పథకం అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు. గత సంవత్సరం కాలంగా పెండింగ్‌లో ఉన్న కరెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్, సూరజ్, నాయకులు తదితరులున్నారు.

## ఉచిత ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థులు రాబోయే విద్యా సంవత్సరానికి వివిధ పాఠశాలల్లో, గురుకులాల్లో ప్రవేశం కోసం మీసేవద్వార దరఖాస్తులకు ఇబ్బందులు పడకుండా పుట్ట లింగమ్మ ట్రస్టుద్వార వారికి ఉచితంగా సేవలు అందించటానికి సిద్దంగా ఉందని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం పట్టణంలోని రాజగృహలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవటానికి ఆర్థికంగా ఇబ్బందులు పడే వారి కోసం ట్రస్టుద్వార సహాయం అందించటం జరుగుతుందన్నారు. 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునేవారి ఇంటివద్దకే ట్రస్టు సభ్యులు వచ్చి ఆన్‌లైన్ ద్వార దరఖాస్తులు చేస్తారన్నారు. పేదవారిలో విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించటమే తమ లక్ష్యమన్నారు. ఆన్‌లైన్‌ద్వార దరఖాస్తులు చేసుకునేవారు ట్రస్టు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కుర్రు లింగయ్య, టిఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణగౌడ్, రవిందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల గంగానగర్ స్కూల్ హెచ్ఎం నిఖత్ ఫాతిమా నిర్వహించిన ఖాజ గరీబ్ నవాజ్ ఆట పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలలో గాంధీ పార్కు స్కూల్, మల్లికార్జున్ నగర్ స్కూల్, జిఎం కాలనీ స్కూల్, గంగానగర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చూపించారు. కబడ్డీ, లాంగ్ జంప్, రన్నింగ్, కోన్ జంప్, క్రికెట్ పోటీలు జరిపారు. పోటీ నిర్వహకురాలు గంగానగర్ హెచ్ఎంఎ నిఖత్ ఫాతిమాను కార్పొరేటర్ దాతు శ్రీనివాస్‌ను మంత్రి, ఎమ్మెల్యే కొనియాడారు.

## ఆర్మీలో ఎంపికైన యువకునికి సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఇటీవల జరిగిన ఆర్మీ రిక్రూట్మెంట్‌లో భాగంగా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల రోహిత్ ఎంపిక కాగా, సోమవారం గ్రామ యువత పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు. దేశ రక్షణలో సేవలందించడం ఒక అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో ఇరుగురాల రమేష్, శేఖర్, రాజు, అనవేన వేణు, పెద్దపల్లి రాకేష్, జనగామ శేఖర్, వంగల విజయ్ తదితరులున్నారు.

# సరైన వేబిల్ లేని ఐరన్ లోడ్ లారీ పట్టివేత

**-మామూలుగా తీసుకుంటున్న పోలీసు శాఖ, సంబంధిత శాఖ అధికారులు**

**- సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లిన విలేకరులను దుర్భాషలాడిన వ్యాపారి**

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి గత కొన్ని ఏళ్లుగా జీరో వ్యాపారం చేస్తున్నట్లు అనుమానాలకు తావిస్తుంది. ఇందులో భాగంగానే ఆదివారం బోథ్ పోలీసులు పెట్రోలింగ్ సమయంలో ఐరన్ లోడ్‌లతో వచ్చిన రెండు లారీలను తనిఖీలు చేయగా ఐచర్ వాహనానికి ఐరన్‌కు సంబంధించిన వేబిల్ ఉండగా టారస్‌లో వచ్చిన ఐరన్‌కు సంబంధించిన ఎలాంటి పేపర్లు లేక పోవడంతో టారస్ లారీని స్థానిక పోలీసు స్టేషన్‌కు పోలీసులు తరలించారు. వాస్తవానికి అయితే ఇసుకకు గాని సలాకకు గాని లారీల వెంబడి వేబిల్ వంటి పత్రాలు కచ్చితంగా ఉండాలి. అవేవి లేకుండా ఆది వారం బోథ్ మండల కేంద్రంలో జీరో వ్యాపారానికి నిలువెత్తు నిదర్శనంగా బోథ్‌కు చెందిన రాయిపెల్లి సచిన్‌కు సంబంధించిన సలాక పట్టుకోవడం వెనుక పలు అనుమానాలకు తావిస్తోంది.



వాస్తవానికి అయితే పోలీసు స్టేషన్‌కు తరలించి లారీ సంబంధిత శాఖకు రిపోర్ట్ చేయాల్సిన పోలీసులు కాలయాపన చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారుల అండదండలతో లారీని విడిపించుకునే ప్రయత్నాలు జోరుగా జరుపుతున్నారు. రాత్రి తనిఖీల్లో భాగంగా పట్టుబడ్డ లారీలకు సంబంధించిన సరైన పత్రాలు ఉన్నాయంటూ సోమవారం ఉదయం పోలీసు స్టేషన్‌కు తెచ్చి సదరు వ్యాపారి డ్రామా చేయడం వెనుక పోలీసు శాఖ వారు సైతం అవి సరైన పత్రాలు అంటూ సదరు వ్యాపారికి మద్దతు పలకడం వెనుక పోలీసు శాఖ, సంబంధిత శాఖ చేతివాటం కనిపిస్తున్నట్లు నిజనిర్ధారణ అవుతుంది.

**- పేపర్లు తనిఖీ చేసే సమయంలో విలేకరులను దుర్భాషలాడిన సదరు వ్యాపారి...**

పెట్రోలింగ్ సమయంలో పోలీసులు ఐరన్‌కు సంబంధించిన లారీల లోడుకు సరైన పత్రాలు లేవని తనిఖీలు చేసే సందర్భంలో సమాచారం అందుకున్న విలేకరులు దాదాపు 8 మంది అక్కడికి వెళ్లగా ఆగ్రహావేశాలకు లోనైన సదరు వ్యాపారి రాయిపెల్లి సచిన్ అనుభవం లేకుండా హవులేగాళ్లు చెప్పి మాటలు మీరు వింటారా అని పోలీసు ముందే అనడంతో అక్కడ ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సోమవారం సంబంధిత వ్యాపారిపై బోథ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న విలేకరులను ఇలా నీచంగా దుర్భాషలాడం విలేకరుల మనోభావాలను దెబ్బతీయడమేనని సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

**-సంబంధిత శాఖకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం..**

ఆదివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేసే సమయంలో ఉన్న లారీలను తనిఖీ చేయగా వాటికి సంబంధించిన ఐరన్ లోడ్ లారీలకు సరైన పత్రాలు లేక పోవడంతో సంఘటనా స్థలంలో ఉన్న విలేకరులు సంబంధిత అధికారికి చరవాణిలో సంప్రదించి ఫిర్యాదు చేసినా గాని సోమవారం సాయంత్రం వరకు కూడా సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం వెనుక మతలబ్ ఏంటో ఇట్టే అర్థమవుతుంది.

ఆదిలాబాద్ వార్త

## సాలేవాడ(కె) శివాలయంలో పూజలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని సాలేవాడ (కె) గ్రామంలో ఉన్న శివ శంకర హర హర మహాదేవ్ దేవాలయంలో ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మహాశివరాత్రిని పురస్క రించుకొని ఆ దేవాలయాన్ని సంద ర్శించారు. అనంతరం ఆ దేవా లయంలో ఉన్న పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఆత్రం లచ్చు పటేల్, బీర్సాయిపేట్ ఎంపీటీసీ చిత్రం సుమిత్ర, భీంరావు, నర్సాపూర్ కొలెంగ రాణిసీతారం, ఎంపీటీసీ గంగాపూర్, రాథోడ్ సరదా, బలిరాం పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని షీ టీం హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ అన్నారు. సోమ వారం మండలంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీ టీంకు సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో షీటీం సభ్యులు భాగ్యశ్రీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వంతో ప్రజలు గోస పడుతున్నారు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేసీఆర్ ప్రభుత్వంతో ప్రజలు గోస పడుతున్నారని బీజేపీ నాయకులు ఇన్‌చార్జి నల్ల రత్నాకర్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలో భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అనునిత్యం పని చేస్తూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నీతివంతమైన పాలన సాగిస్తున్నదన్నారు. ప్రజలను అష్టకష్టాలు పెట్టి, వారి జీవితాలతో చెలగాలమాడుతూ గోస పెట్టి దుర్మార్గపు కేసీఆర్ ప్రభుత్వ రాష్ట్రంలో నిజాం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. అలాంటి ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజలు సంక్షేమం, అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆదరించి, కేంద్ర ప్రభుత్వం పథకాలను, విజయాలను ఇంటింటికీ చేరవేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి స్వామి, మండల ఉపాధ్యక్షులు నక్క ధనంజయ, ప్రధాన కార్యదర్శి దేవన్న, బీజేవైఎం అధ్యక్షులు కిరణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి వన్నెల లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు ఎడిపెల్లి రవితేజ, సీనియర్ నాయకులు రవీంద్రరెడ్డి, కైలాస్, శ్రీనివాస్, దేవన్న, రవి, మహేశ్, వినోదన్, ప్రమోద్ పాల్గొన్నారు.

## రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్‌గా రోకన్న రమేశ్

జైనథ్, ప్రభాతవార్త:



రైతుబంధు సమితి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్‌గా రోకన్న రమేశ్ నియమితులయ్యారు. ప్రస్తుతం రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్‌గా కొనసాగుతున్న అడ్డి భోజారెడ్డి ఇటీవల డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన నేపథ్యంలో ఖాళీ అయిన రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ స్థానాన్ని జైనథ్ మండల మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రోకన్న రమేశ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా రైతుబంధు సభ్యులుగా గడ్డం జగదీశ్‌రెడ్డిని నియమించారు. తనను కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగురామన్నకు రోకన్న రమేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా సహాయ (శిక్షణ) కలెక్టర్ పి. శ్రీజ**

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల త్వరితగతిన పరిష్కరించాలని ఆదిలాబాద్ జిల్లా సహాయ (శిక్షణ) కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ దరఖాస్తులను సమర్పించారు. గుడిహత్నూర్ మండలంలోని సోయంగూడ గ్రామానికి చెందిన వెడ్మ చంపత్‌రావు గిరిజా కోళ్ల పెంపకానికి రుణం మంజూరు చేయాలని, జైనూరు మండలంలోని మాని కొలాంగూడకు చెందిన ఆత్రం భీమావు, సిడాం భీమ్రావు, ఆత్రం మారుసిడాం , ఆత్రం మాణిక్‌రావు, ఆత్రం లచ్చులు తమకు ఎద్దుల బండి ఎద్దుల జతలను మంజూరు చేయాలని కోరారు. ఆయా అర్జీలను పరిశీలించిన సహాయ కలెక్టర్ శాఖల వారీగా కేటాయించారు. సంబంధిత అధికారులు సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ జనరల్ భీమావ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్, ఒఎస్‌డీ కృష్ణయ్య, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఎఓ రాంబాబు, జేడీఎం నాగభూషణం పాల్గొన్నారు.

## అగ్రస్థానంలో నిలిచింది బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డిసెంబర్ 2022 తో ముగిసిన మూడవ త్రైమాసికంలో పీఎస్బీలు 65శాతం బలమైన లాభ వృద్ధిని నమోదు చేసిన రూ.29,175 కోట్లకు చేరుకున్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాల శాతం వృద్ధిపరంగా అగ్రస్థానంలో నిలవడంతో గర్వంగా ఉంది. క్రెడిట్ మొత్తం మా కష్టమర్లకే అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. రుణదాత ప్రకటించిన త్రైమాసిక ఫలితాల ప్రకారం డిసెంబర్ 2020 చివరి నాటికి 139శాతం లాభంతో రూ.77కోట్లకు చేరుకుందన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ శ్రీకాంత్ స్వామి, సబ్ మేనేజర్ ఫణిందర్, క్యాషియర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండలంలోని ఆరెపల్లి గ్రామ సమీపాన ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కోకస్‌మన్నూర్ గ్రామానికి చెందిన కాండ్లే ప్రసాద్(45) దంపతులు కోకస్‌మన్నూర్ నుంచి నిర్మల్ వైపు వెళ్తుండగా వెనుకనుంచి వచ్చిన లారీ, మోటార్ సైకిల్‌ని ఢీకొట్టడంతో మోటార్ సైకిల్‌పై ఉన్న కాండ్లే ప్రసాద్ దంపతులు పడిపోయారు. కాండ్లే ప్రసాద్ తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్యకు స్వల్ప గాయాలతో బయట పడింది. వీళ్లకు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం నుంచి కోకస్ మన్నూర్ నుంచి వెళ్లిపోయి వన్నెల్‌లో నివసిస్తున్నారు. వన్నెల నుంచి కోకస్‌మన్నూర్ వచ్చి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ మారుతి వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్‌కు తరలించారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు తెలిపారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ క్లాసులు నిర్వహించారు. ఈ స్పెషల్ క్లాసులను సోమవారం డీఈఓ ప్రణీత సందర్శించారు. మరో రెండు నెలల్లో 10వ తరగతి పరీక్షలు ఉన్నాయని ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదువుకొని ఉత్తమ మార్కులు సంపాదించి అమ్మానాన్నలకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. డీఈఓతో పాటు వినోద్‌రెడ్డి, అజయ్, రాజేందర్, సుమలత, రాకేష్, నగేష్, కృష్ణచైతన్య ఉన్నారు.

## బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని ఉట్నూర్ జడ్పీటీసీ సభ్యురాలు చారులత రాథోడ్‌అన్నారు. సోమవారం మండలంలోని సమక, పాటగూడ గ్రామాల్లో నిర్వహించిన హాత్ సే హాత్ అభియాన్ యాత్రలో భాగంగా కర పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజల్లో ఎండగట్టడం కోసం హాత్ సే హాత్ అభియాన్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమోరె నాగోరావు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు గాయక్‌వాడ్ దిలీప్, నాయకులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

# ఓ బాలకార్మికుల్లారా మిమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడా

**- చదువుకోక ఇటుకబట్టీల్లోనే కాలంవెళ్లదీస్తున్న చిన్నారులు**

**- వ్యవసాయ భూముల్లో విచ్చలవిడిగా ఇటుకబట్టీల వ్యాపారం**

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటుకబట్టీల వ్యాపారస్తుల ఆగడాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా మండలంలోని తాండ్ర, బీరవెల్లి, ప్యారామూర్, జాం గ్రామాలలో కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా నిర్వహిస్తున్నటువంటి ఈ మట్టి ఇటుకల వ్యాపారాన్ని అడ్డుకునే అధికారులే లేకుండా పోయారు. దొంగచాటున చెరువులు, కుంటలు, శిఖం భూములలో నుంచి మట్టిని తీస్తూ ప్రభుత్వ ఆదాయానికి ఇటుకబట్టీల నిర్వాహకులు గండి కొడుతున్నారు. పట్టా భూముల నుంచి మట్టిని తీస్తున్నామని చెప్పుకోవడం గమనార్హం. అటు అధికారులు కూడా వత్తాసు పలకడం విడ్డూరంగా ఉంది. అంతేకాకుండా పక్క రాష్ట్రాలైన ఒరిస్సా, మహారాష్ట్ర నుంచి కార్మికులను తీసుకువచ్చి ఇటుక బట్టీలలో పనికి వినియోగిస్తున్నారు. లేబర్ చట్టంలో పొందుపర్చినటువంటి లింగ వివక్ష లేకుండా (ఆర్టికల్ 39) భార్య, భర్తలకు సమాన కనీస వేతనాలు ఇస్తున్నారు. ప్రమాద ఇన్సురెన్స్, హెల్త్ కార్డులు, నివాస సముదాయాలు, వాటికి కరెంటు సౌకర్యం లాంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా బాల కార్మికులతో కూడా వెట్టి చాకిరి చేయిస్తున్నారు.



ఇటుక బట్టీలలోని కార్మికుల శ్రమను సంపాదనగా మార్చుకుంటున్న ఇటుకబట్టి నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు ప్రతీనెల మామూళ్ల తీసుకుంటూ ఇటుకబట్టి నిర్వాహకులకు సలాం అంటూ గులాంగిరి చేస్తున్నట్లు మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఇలాంటి అక్రమ ఇటుక బట్టీలకు ప్రభుత్వ అనుమతి ఉందా..? ఉంటే ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించే నిర్వహిస్తున్నారా అనేది దానిపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా కలెక్టరేట్ ముందు నాగళ్లతో రైతుల నిరసన

**- ఎరువులను అధికధరలకు విక్రయిస్తున్న దుకాణదారులపై చర్యలు తీసుకోవాలి**

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు**


నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ముందు రైతులు నాగళ్లు, యూరియా బస్తాలతో నిరసన తెలిపారు. తమకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, రశీదులను ఇవ్వమంటే తెల్లకాగితంపై రాసి ఇస్తున్నారని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి యూరియా కోసం ఎన్నో ధరలఖాస్తులు చేసినా, గత సోమవారం రోజు కూడా నూతన కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఫిర్యాదుచేశామని, జడ్పి సమావేశంలో కూడా చర్చ జరిగినా కూడా యూరియా ధరలు తగ్గడం లేదని రైతులు వాపోయారు. ముధోల్ ఏడిఏ విధులకు హాజరుకావడం లేదని, జిల్లా అంజి ప్రసాద్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలోని ఎరువుల దుకాణాల యాజమాన్యం ఎరువులకు ధరలను రూ.320,330 రూపా యల ఎరువులను విక్రయిస్తుంటే అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ ధరలకు ఎరువులను విక్రయించి తెల్లపేపర్‌పై బిల్లు ఇస్తున్నారని, కొందరు రైతులకు బిల్లులు అడిగిన వారికి 266 రూపాయలకు మాత్రమే ఒరిజినల్ బిల్లు ఇచ్చి రైతాంగాన్ని మోసం చేస్తున్నారన్నారు. ఎటువంటి చర్యలు తీసుకోని జిల్లా అగ్రికల్చర్ అధికారి అంజి ప్రసాద్‌ను, ఏవో గణేష్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్, సహాయ కార్యదర్శి తిమ్మాపూర్ ముత్తన్న, గైని దేవేందర్, నగర్ మహిరాజ్, పత్తిరెడ్డి జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాఫిర్యాదుల విభాగాన్ని సద్వినియోగం చేసుకోండి

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం రోజున మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాఫిర్యాదుల విభాగంను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహసిల్దార్ సంతోష్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజు ఒక్క దరఖాస్తు రాలేదని, మండల ప్రజలు ఏ సమస్యలు ఉన్న ప్రజాఫిర్యాదుల విభాగంలో దరఖాస్తు చేసుకోవచ్చని తహసిల్దార్ తెలిపారు.

## బోరిగాంలో ఉపాధిహామీ పనులు ప్రారంభం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలం లోని బోరి గాంగ్రా మంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఎర్రం అమృత మురళీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జ్యోతి దేవన్న, ఉప సర్పంచ్ లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవన్న, కారోబార్ ముత్యం, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## ఆహారభద్రత చట్టం పూర్తిస్థాయిలో అమలుపర్చాలి

**- ఆహారభద్రత చట్టం కమీషన్ చైర్మెన్ తిరుమల్ రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆహారభద్రత చట్టంను పూరిస్థాయిలో అమలు పర్చాలని ఆహారభద్రత చట్టం కమీషన్ చైర్మెన్ తిరు మల్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు జిల్లాలోని దిలావర్‌పూర్ మండలంలోని నర్సాపూర్ జి ప్రాథమిక పాఠశాల, రాంపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం, దిలావర్‌పూర్ రేషన్‌షాపు, పిహెచ్‌సిలలో ఆహారభద్రత చట్టం అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రం, రేషన్‌షాపు ఆరోగ్యకేంద్రాలు, పాఠశాలలను, మధ్యాహ్న భోజనం తదితర వాటిని సందర్శించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ జి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరు, బియ్యం, పప్పులు, కోడిగుడ్లు తదితర వాటి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం స్టోర్‌రూమ్‌లోని సరుకులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉంది, చట్టాల గురించి తెలుసుకోవాలని విద్యార్థులకు హితవుపలికారు. అలాగే రాంపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్‌వాడీ టీచర్, బాలింతలు, గర్భిణీలు, ఆశా వర్కర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా, పోషకాహార పదార్థాలు సమయానికి పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, డిఆర్‌డివో విజయలక్ష్మి, డిఎంఅండ్‌హెచ్‌వో ధన్‌రాజ్, సివిల్ సప్లై తనూజా, డిఎం శ్రీకల, ఐసిడిఎస్ పిడి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## బావిలో పడి బాలుడి మృతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రతీరోజు తమ కళ్లముందే ఆడుతూ పాడుతూ ఉండే తమ కుమారుడు బావిలో పడి శవమై కనిపించడంతో తల్లితండ్రుల రోధనలతో పాటు గ్రామంలోని వారంతా కన్నీంటి పర్యంతమయ్యారు. నిన్నటి నుంచి కనిపించకుండా పోయిన తమ కొడుకు ఎలాగైనా ఇంటికి తిరిగి వస్తాడు కదా అని అనుకున్న కుటుంబ సభ్యులకు బావిలో విగత జీవిగా కనిపించడంతో వారి బాధ వర్ణనాతీతం. వివరాలు ఇలా ఉన్నాయి. కుభీర్ మండలంలోని గొడిసెర గ్రామానికి చెందిన లాయేవార్ రుక్మిణి దత్తహరి దంపతులు వ్యవసాయం చేసుకుంటుండేవారు. వీరికి ఇద్దరు సంతానం కాగా తన కుమారుడు లాయేవార్ సందేశ్(9) నిన్న సాయంత్రం నుంచి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలను సైతం చూసినా ఫలితం లేకపోయింది. కుమారుడి ఆచూకీ కోసం కుభీర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా సోమవారం పోచ్ గ్రామానికి దగ్గరలో ఉన్న బావిలో సందేశ్ శవమై తేలాడు. కొడుకు మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తమ కొడుకు మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు తల్లితండ్రులు పోలీసులకు దరఖాస్తు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కుభీర్ పోలీసులు తెలిపారు.


## ముధోల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలి

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగంలో తహసిల్దార్ శ్యామ్ సుందర్‌కు వినతిపత్రం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజల నుంచి వినతులను స్వీకరించేందుకు ఫిర్యాదుల విభాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముధోల్ గ్రామ ప్రజలు, యువకులు ముధోల్ తాలూకా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసేందుకు కావాల్సిన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా ఆడ పిల్లలు మధ్యలోనే చదువును ఆపివేస్తున్నారని అన్నారు. కళాశాల ఏర్పాటుపై గత 15 సంవత్సరాలుగా కోరుతున్నామని, ఎన్నోసార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ కాలేజ్ గురించి ఎలాంటి ప్రస్తావన జరుగలేదన్నారు. సంవత్సరం క్రితం ముధోల్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని సర్వే చేపట్టారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ముధోల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ముధోల్‌తోపాటు చుక్కపక్కల మండలాల విద్యార్థులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## టీఎస్ ఐడీసీ చైర్మెన్‌కు ఘన సన్మానం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్‌గా సముద్రాల వేణుగోపాలచారి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా టీఎస్సీవో నాయకులు వేణుగోపాలచారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు ప్రభాకర్, రవికుమార్, తదితరులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లా అభివృద్ధికి అందరం కలిసి పని చేయాలని, సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పకడ్బంధీగా నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధులు పథకాల పురోగతిని ప్రచారం చేయడంతో పాటు లోపాలను గుర్తించి పరిష్కరించే దిశగా ప్రభుత్వంతో కలిసి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత గల ప్రతి జర్నలిస్టు సంక్షేమాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జిల్లా అభివృద్ధిలో కలిసి పని చేద్దామని అన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన మంచిర్యాల జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ

మందమర్రి, ప్రభాతవార్త



సోమవారం మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు, గ్రామ సర్పంచ్ ఫర్హీన్ సుల్తానా, ఎంపీపీ గుర్రం మంగా, జెడ్పీటీసి వేల్పుల రవి, వైస్ ఎంపీపీ రాజకుమార్, కోఆప్షన్ సభ్యులు నసీరు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవరావు, చిర్రకుంట సర్పంచ్ కొమురయ్య, ఉపసర్పంచ్ మిట్టపల్లి రమాదేవి, మాజీ సర్పంచులు కమల మనోహర్ రావు, ఆసంపల్లి రాజయ్య, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్రీనివాస్ గౌడ్, ఫిరోజ్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని కొంన పేట గ్రామంలో 10లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్‌తో మన్నేగూడెం గ్రామంలో 13లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్‌తో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బొనగిరి నిరంజన్ గుప్తా, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, సర్పంచులు తిరుపతి రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, పాక్స్ చైర్మన్ మేకల మల్లేష్ ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమా ద్వారా తాపీ భవన నిర్మాణ కార్మికులకు ఎంతో మేలు

**-కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుకన్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తాపీ సంఘ భవనంలో భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులకు ప్రభుత్వ ఇన్సూరెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 150 మంది కార్మికులకు బెల్లంపల్లి కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుకన్య ఇన్సూరెన్స్ చేయించారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు ప్రతి ఒక్క కార్మికుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని బెల్లంపల్లి కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుకన్య అన్నారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని తాపీ కార్మిక సంఘం భవనంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు ఇన్సూరెన్స్ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బెల్లంపల్లి ప్రాంతాల్లో తాపీ కార్మికులు వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారని వారి సంక్షేమం కోసం కార్మిక శాఖ తగు చర్యలు తీసుకుంటుందని ఆమె తెలిపారు. తాపీ కార్మికులు ఇన్సూరెన్స్ చేయించుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఈ విషయాన్ని కార్మికులు గుర్తించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు గెళ్లి రాజలింగు, అధ్యక్షుడు తాడిషెట్టి రాంకుమార్, ప్రధాన కార్యదర్శి ఎలగల శ్రీనివాస్, కోశాధికారి సంకరి కృష్ణ, ఉపాధ్యక్షులు దుంపల రాజయ్య, పతంగి బిక్షపతి, ఎంజల కుమార్, పచ్చ శ్రీను, జె. కుమార్, బి. రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన "స్పోర్ట్స్" కార్నివాల్ మీట్

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గద్ద రాగడి యందు గ్రీన్‌వుడ్ పాఠశాలలో గ్రీన్‌వుడ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ భరద్వాజ నాయుడు, ఎంఈవో పోచయ్య, ఏజీఎం పవన్ కుమార్, బిల్డింగ్ ఓనర్ తోట రవి ఘనంగా స్పోర్ట్స్ కార్నివాల్‌ను ప్రారంభించారు. ఈ కార్నివాల్‌లో ప్రిన్సిపల్ అయూబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ స్పోర్ట్స్ కార్నివాల్ మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డాక్టర్ భరద్వాజ నాయుడు, ఏజీఎం పవన్ కుమార్, ముఖ్య అతిథి ఎంఈవో పోచయ్య మాట్లాడుతూ ఏటా వార్షిక క్రీడాపోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఖోఖో, కబడ్డీ, త్రో బాల్, టెన్నికాయిట్, చెస్ ఇంకా అనేక ఆటలు ఈ స్పోర్ట్స్ కార్నివాల్ కోసం ప్లాన్ చేయబోతున్నట్లు వారు తెలిపారు. విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేయబడుతాయి. మేము ఆటగాళ్ళందరినీ 4 గ్రూపులు విభజించి ఆటలను నిర్వహించామని, ఈ క్రీడలు విద్యార్థులను శారీరకంగా ఆరోగ్యంగా, దృఢంగా చేస్తాయి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని, ప్రతి విద్యార్థికి ఏదైనా ఒక ఆటపై ఆసక్తి ఉంటుంది విద్యార్థి దానిని గుర్తించి బాగా ఆడాలని, రాష్ట్ర, జాతీయాలకు ఎంపికైన వారికి ఈ సర్టిఫికేట్లు చాలా సహాయకారిగా ఉంటాయని, ఆటలతో విద్యార్థుల్లో మానసిక స్థైర్యం పెరుగుతుందని, గెలుపు ఓటములని సమానంగా స్వీకరించే గుణం అలవడుతుందని తోటి విద్యార్థులతో మసులుకునే విధానం స్నేహం పెంపొందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన కవాతు దృశ్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## దుర్గామాత ఆలయ నిర్మాణానికి రూ॥51 వేల విరాళం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



ఆలయ నిర్మాణానికి లక్షెట్టిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారి మైలారపు శంకరయ్య, ఆయన కుమారులు శ్రీనివాస్, సుధాకర్‌లు రూ.51 వేల విరాళాన్ని అందజేసి తమ దైవ భక్తిని చాటుకున్నారు. జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆ కమిటీ సోమవారం వీరిని సంప్రదించడంతో ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన ఈ దాతలకు గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి సహకరించాలని సర్పంచ్ కోరారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



సోమవారం రోజున రెండవ వార్డుకు చెందిన ధూంధాం కళాకారుడు చొప్పదండి దుర్గ అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకొని జిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజా రమేష్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం జిఎస్ ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల సాగర్, పొన్నాల సుమన్, పిలి కిరి నాగరాజు, ఉప్పలపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## అనారోగ్యం కారణంగా మరణించిన కళాకారుడు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



రామకృష్ణాపూర్ 2వ వార్డు జ్యోతి నగర్‌కు చెందిన ప్రజా నాట్య మండలి తెలంగాణ ధూం ధాం కళాకారుడు, సిపిఐ పార్టీ బస్తి కార్యదర్శి చొప్పదండి దుర్గ సోమవారం రోజున అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలిసి. సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి పౌల్, అక్బర్ అలీ, ఇప్పకాయ లింగయ్య, నాయకులు, జిల్లా కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బూదాకుర్దులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి మండలం బూదా కూర్ద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, అనంతరం గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన బెల్లంపల్లి శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య. తదుపరి చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం కానీ ఇంకా రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో ఉచిత పథకాలను అందజేస్తుంది. ఇట్టి అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాణి, స్థానిక సర్పంచ్ కృష్ణమూర్తి, మండల ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ యాత్ర

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా సోమవారం లక్షెట్టిపేట మున్సిపలిటీలో మోదేల 6వార్డులో ఇంటి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పథకాల గురించి గడప గడపకు చెప్పడం జరుగుతుందని అన్నారు. ఏ వార్డు వెళ్లిన ఇదే సమస్య డ్రైనేజీ, అర్హులకు కూడా పెన్షన్ రావట్లేదని, ఎప్పుడో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఉన్న ఇందిరమ్మ ఇల్లు తప్ప కేసిఆర్ ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అంతేకాక గ్రామంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, కేసిఆర్ ఇస్తా అన్న నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని అన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు, నిరుద్యోగులకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీనిలో కాంగ్రెస్ మున్సిపాలిటీ మండల నాయకులు మోదేల ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



తెలంగాణకు హరితహారం, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో భాగంగా పురపాలకు సంఘాల పరిధిలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాలలో నాటిన మొక్కల సంరక్షణ ప్రతీ ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఆదర్శనగర్‌లో గల పట్టణ ప్రకృతి వనంతో పాటు సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠదామాలను మున్సిపల్ కమీషనర్ అంజయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కెలక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రకృతి వనాలలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని, సకాలంలో నీటిని అందిస్తూ వాటి ఎదుగుదలకు తోడ్పడాలని నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్ పరిధిలో కేటాయించిన సెగ్రిగేషన్‌షెడ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రతీ రోజు ప్రతీ ఇంటి నుండి తడి పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, వీటిలో ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి సేంద్రీయ ఎరువుల తయారికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ పరిదిలో కేటాయించిన వైకుంఠదామాల పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయడంతో పాటు వైకుంఠదామాలలో నీరు, విద్యుత్ సౌకర్యాలను కల్పించి వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రమోద్, సానిటరి ఇన్స్పెక్టర్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు



*వాంకిడి,ప్రభాతవార్త :*

అతి పురాతనమైన ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. వాంకిడి మండలంలోని నగేగావ్ గ్రామ పంచాయతీ గడెమర్ల కమలాపూర్ గ్రామలో శ్రీశివ శంకర్ భవ్య జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ కమిటి సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో నూతన షెడ్డు, బోర్వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో వివిధ గ్రా ్వజలతో సమావేశమై ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సమస్యలు తెలుకొని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ మడావి బాబు, వైస్ ఎంపిపి సెండే రాజ్‌కుమార్, ఐటిడిఏ డైరెక్టర్ సోయం భీంరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంరం భుజలింగు, శంకర్, దీపక్ ముండే, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆదివాసి నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

**-ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



బాలురుతో పాటు బాలికలు సమానంగా రాణించాలని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలలో గత సంవత్సరం 9వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను మెరిట్ స్కాలర్ షిప్ కోసం ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాలురతో పోటీపడి చదవాలన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థినులను ప్రోత్సహించడానికి కోరమంట్ సంస్థ వారు చేసిన కృషిని అభినందించారు. వ్యవసాయాధికారుల సూచనలు సలమాలతో రైతుల ఆదాయం రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులను కంపెని ప్రతినిధులు ఘనంగా సన్మానించడంతో పాటు మొదటి బహుమతి కింద రూ. 5 వేలు, రెండవ బహుమతి కింద రూ. 3,500 విద్యార్థులకు అందజేయడంతో పాటు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమలంఓ డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కంపెని ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, రుక్మాందర్‌రెడ్డి, నాగరాజు, కుమార్, ప్రియత మారెడ్డి పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై నిత్యం అవగాహన కల్పించాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*




సైబర్ నేరాలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి జిల్లా పోలీసు అధికారులతో నెలవారి సమీక్షాపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు ఏ విధంగా పాల్పడుతున్నారో వివరిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లలపై అఘాయత్యానికి పాల్పడితే వారికి త్వరితగతిన చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషిచేయాలని పేర్కొన్నారు. జిల్లా పోలీసుల పనితీరపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, అదనపు ఎస్పి(ఏఆర్) భీమ్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, పోలీసు అధికారులు, డీపిఓ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, ఇతరపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది డబుల్ ఇంజన్ ప్రభుత్వమే

**-డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు**

*బెజ్జూర్,ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలోని కుశ్నపల్లి పాపన్‌పేట్, సోమిని గ్రామాలలోని సోమవారం శక్తి కేంద్రాలలో ప్రజాగోస బీజేపి భరోసా కార్నర్ సమావేశంలో భాజపా సిర్పూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బెజ్జూర్ మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత స్వర్గీయ పాల్వాయి పురుషోత్తంరావుదేనని అన్నారు. రానున్న రోజుల్లో వచ్చేది డబుల్ ఇంజన్ ప్రభుత్వమేనని, కేంద్రంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని, ప్రతీ ఒక్క కార్యకర్త భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేయాని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు జాడి దిగంబర్, దళిత ముర్చ జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుతపి, మండల ఇంచార్జి సమీర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ, మాజీ వైస్ ఎంపిపి తాళ్ల రామయ్య, మాజీ సర్పంచ్‌లు లింగాల శంకరయ్య, వసీఉల్లాఖాన్, ఉప సర్పంచ్ కోర్త తిరుపతి, మెస్రం రాజారాం, దుబ్బుల నారాయణ, కోవ కిష్టయ్య, బెనికి శ్యామ్ సుందర్, ఎలాజీ నారాయణ, కొముురం నందరాం, సెడ్మెక రమేష్, కొడప సత్యవాన్, శక్తి కేంద్ర ఇంచార్జి ఎల్ములే తిరుపతి, బూత్ అధ్యక్షులు సప్తగిరి, రౌతు చంటి, లంగారి ప్రభాకర్, రమేష్, దండెర నానయ్య, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

**తిర్యాని ఎస్సై చుంచు రమేష్**

*తిర్యాని,ప్రభాతవార్త;*



యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని తిర్యాని ఎస్సై చుంచు రమేష్ పేర్కొన్నారు. సోమవారం తిర్యాని మండలంలోని గోపేర, నాగుగూడ గ్రామాల్లోని ఆదివాసి యువకులకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ కిట్లను తిర్యాని ఎస్సై చుంచు రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు దుర్వాలట్లకు లోను కాకుండా సామాజిక పనుల్లో పాలు పంచేకుంటూ సమాజాభివృద్ధికి పాటు పడాలన్నారు. అలాగే సమయాన్ని వృధా చేయకుంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ క్రమంలో పోలీసుల నుండి ఎలాంటి సహయ సహకారాలు కావాలన్నా తాము అందించడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉన్నా మన్నారు. అసాంఘిక శక్తులకు ఎవరు సహకరించవద్దన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని ఈ వాలీబాల్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పటేళ్ళు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

# కార్మికుల వేతనాల పెంపు హర్షనీయం

*తిర్యాని,ప్రభాతవార్త;*



మధ్యాహ్న బోజన పథకం కార్మికుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడం ఎంతో హర్షనీయమని సిఐటియూ మధ్యాహ్న బోజన పథకం జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి పేర్కోన్నారు. సోమవారం తిర్యాని మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియూ పోరాటాల ఫలితమే ఈ మధ్యాహ్నభోజన కార్మికుల పెంపు అన్నారు. మధ్యాహ్న బోజన కార్మికుల వేతనం వేయి రూపాయల నుండి 3వేల రూపాయాలకు పెంచుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం జివో విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియూ తరుపున ధన్యావాదాలు తెలియజేస్తున్నామన్నారు. కాగా ఈ నెల 28న తిర్యాని మండల కేంద్రంలోని కుమ్రంభీం కాంప్లేక్స్‌లో సమావేశం నిర్వహించి నూతన కమిటీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాని మండల సంఘనాయకులు మనబోతుల లక్ష్మి, మడావి చంద్రకళ, వినోద, వెడ్మ ఉర్మిల, జుగునాకర్. ఇస్రుబాయి, తదితరులు పాల్గోన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణం లోని కృష్ణవేణి హైస్కూల్, అరుణోదయ విద్యాలయంలో సోమ వారం పదో తరగతికి సంబంధించిన అంతర్గత మూల్యాం కన మార్కులను పరిశీ లన చేయడం జరిగింది. విద్యార్థులకు సంబంధించిన ఫార్మేటివ్ అసెస్మెంట్, కోకరికులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఉపా ధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం లీడర్ జడ్పిఎస్ఎస్ భట్టుపల్లి ప్రధా నోపాపాధ్యాయులు తూడూరు నాగేశ్వర్‌రావు, టీమ్ మెంబర్లు, డి.సత్యనారాయణ, హాదియా బేగంలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధిని చూసి

# బిఆర్ఎస్‌లో చేరికలు

### -కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి చేరికలు పెరుగుతున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్, ఇతర గ్రామాలకు చెందిన వందలాది మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బిఆర్ఎస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు బిఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ కెసిఆర్ అద్భుతమైన పాలన, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు. కెసిఆర్ అభివృద్ధి పితామాహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు. ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కెసిఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి, దేశానికి శరణ్యమన్నారు. బిఆర్ఎస్‌ది నూరుశాతం అభివృద్ధి అజెండా అని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్‌లది అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని దుర్బుద్ధి అని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపిలు దొందూ దొందే అని తెలిపారు. ఈరెండు ఎడుపుగొట్టు పార్టీలేనని, తెలంగాణకు శనిలా దాపురించాయని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందరగిరి వెంకన్న ఆలయ నూతన

# పాలక వర్గం ఎన్నిక ఎప్పుడు ?

### పదవి కాలం ముగిసి పది నెలలు గడుస్తున్నా కాలయాపన ఎందుకు ?

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ శ్రీ వేంకటేశ్వర ఆలయ చైర్మన్, పాలక వర్గం పదవీ కాలం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికి కొత్త వారిని ఎందుకు నియమించడం లేదు అనే సందేహానికి తెర పడటం లేదని ఆశావాహులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలతో పాత పాలక వర్గం పదవీ కాలం ముగిసినట్లు దేవాదాయ శాఖ ద్వారా తెలిసింది. 2022 నవంబర్ నెలలో కొత్త పాలక వర్గం ఎన్నిక కోసం నోటిఫికేషన్ ఇచ్చినప్పటికి నేటి వరకు కూడా ఎన్నిక ప్రక్రియ కొనసాగకపోవడం పై పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన కమిటీపై ఎందుకు నీలి నీడలు కమ్ముకున్నాయని, ఎవరెవరు పావులు కదుపుతున్నారో అర్థం కావడం లేదని, అర్హులైన కొత్త వారికి కచ్చితంగా ఆవకాశం ఇవ్వాలని ఆలయ అభివృద్దిని ఆకాంక్షించే ఆశావాహులు కోరుతున్నారు. పార్టీకి చెందిన కొంత మంది నాయకులతో బాటు ప్రత్యేకత కలిగిన ఓ వ్యక్తి ? కూడా ఈ తతంగంలో పావులు కదుపుతున్నారని, ఇప్పటికైనా ఆలయ అభివృద్ధి కొరకు ఆలోచించి వెంటనే పాలక వర్గంతో బాటు నూతన చైర్మన్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని ఆశావాహులు కోరుతున్నారు.

## జ్యోతి హైస్కూల్‌లో అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో మంగళవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం విద్యార్థులు తెలుగు వర్ణమాలలోని అక్షరాలు అఆ ఆకారంలో కూర్చొని వారు తెలుగు బాష యొక్క గొప్పతనాన్ని వారికి తెలుగు భాషపైన ఉన్న ప్రేమని చాటారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నాం

### రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ధర్మపురి నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నీని మూడేళ్లుగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో గత 40 రోజులుగా కొనసాగుతున్న ధర్మపురి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీ సోమవారం ముగిసింది. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి క్రికెట్ టోర్నీలో 152 జట్లు పాల్గొనగా, బుగ్గారం మండల కేంద్రానికి చెందిన రాహుల్ జట్టు, పెగడపల్లి మండలం మద్దెనపల్లి గ్రామానికి చెందిన ఇందిరా జట్టు ఫైనల్‌కు చేరగా ఫైనల్ మ్యాచ్‌లో బుగ్గారం రాహుల్ జట్టు విన్నర్‌గా నిలవగా, ఇందిరా జట్టు రన్నర్‌గా నిలిచింది. విజయం సాధించిన జట్టుకు రూ.60 వేలతో పాటు కప్, షీల్డు, రన్నరప్ జట్టుకు రూ.30 వేలు, కప్, షీల్డ్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్



క్రీడాకారులకు అందించారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ధర్మారంకు చెందిన శివాజి అనే క్రీడాకారుడికి లభించగా అతడికి సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. బహుమతి అందజేసిన అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందడమే కాకుండా క్రీడాకారుల శక్తి సామర్థ్యాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతిభ కనబరిచిన 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసి వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైతం ఆడేందుకు తమవంతు సహకారం అందించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గత మూడు సంవత్సరాలుగా క్రికెట్ క్రీడాకారులందరూ సంతోషంగా టోర్నీలో పాల్గొంటూ ఆటలు ఆడుతున్నారని, టోర్నీ నిర్వహణ కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న క్రీడాకారులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడాకారుల సహకారంతో ఇట్టి టోర్నమెంట్‌ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జగిత్యాల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి రమణారావు, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, ధర్మపురి, బుగ్గారం జడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందారపు రామన్న, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, తహసీల్దార్ వెంకటేష్, సీఐ కోటేశ్వర్, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## "సిండి" కేటుగాళ్ళు

### - బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయాలు
### - లక్షల్లో దోచుకుంటున్న వైన్స్ నిర్వాహకులు
### - చోద్యం చూస్తున్న అధికారులు

సైదాపూర్, ప్రభాతవార్త :



మేం చెప్పిందే ధర... మేం అమ్మిందే మందు... అంటూ "సిండి" కేటుగాళ్ళు మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు... అధికారుల అండ దండలు మెండుగా ఉన్నాయి... ఎవరు మమల్ని ఏం చేయగలరు అన్నట్లు వ్యవహరిస్తూ లక్షల్లో దోచుకుంటూ పంచుకుంటున్నారు... సైదాపూర్ మండలంలో వైన్స్ షాపు నిర్వాహకులు సిండికేటుగా ఏర్పడి దందాను కొనసాగిస్తున్నారు... అధికారులు పట్టించుకోకపోవడంతో మండలంలోని వైన్ షాపు నిర్వాహకుల సిండికేటు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది.... మండల కేంద్రంలో నాగేంద్ర వైన్స్, అంబికా వైన్స్, శ్రీరామ వైన్స్‌లు నిర్వాహకులు సిండికేట్‌గా మారి దందాను సాగిస్తున్నారు. శ్రీరామ వైన్స్ నిర్వాహకులు అధిక ధరలకు మద్యాన్ని మండలంలోని 26 గ్రామాల బెల్టు షాపులకు విక్రయిస్తున్నారు. దీంతో బెల్టు షాపుల నిర్వాహకులు మరో 30 నుండి 40 రూపాయల వరకు పెంచి అమ్ముతూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారు. ఒకో క్వాటర్ మందుపై రూ. 30 నుండి 40 వరకు,



బీరుపై రూ. 50 వరకు పెంచి అమ్ముతున్న బెల్టు షాపుల నిర్వాహకులను ఇదేంటని ప్రశ్నిస్తే మాకే వైన్స్ యాజమానులు రూ. 10 నుండి 20 వరకు పెంచి అమ్ముతున్నారని పేర్కొంటున్నారు.

**- చోద్యం చూస్తున్న అధికారులు**

వైన్ షాపుల నిర్వాహకులు సిండికేటుగా మారి లక్షల్లో దోచుకుంటున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులను నెలకొల్పి విక్రయాలు చేస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. బెల్టు షాపుల నిర్వాహకులు సైతం ఎక్సైజ్ అధికారులకు మామూళ్ళు ఇవ్వడం వల్లనే వారిపై చర్యలు తీసుకోవడం లేదనే అపవాదు లేకపోలేదు.

**- మామూళ్ళ మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు**

వైన్ షాపుల సిండికేటు దందా బహిరంగంగానే సాగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపు నిర్వాహకుల వద్ద నుండి లక్షల్లో ముడుపులు ముట్టుడం వల్లనే వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో సిండికేటు, బెల్టు షాపుల నిర్వాహకులపై ఫిర్యాదులు చేసినప్పటికి ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ముడుపులు ముట్టయనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తు న్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అధికారులే వారిని వంతపాడుతుండడంతో తప్పని పరిస్థితిలో మద్యం ప్రియులు అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేయక తప్పడం లేదు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయించే వైన్ షాపు నిర్వాహకులు, సిండికేటు దందాపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**- వైన్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి : కదిరె రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు**

సిండికేటుగా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి. మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా ఒక్క వైన్ షాపులో బెల్టు షాపు నిర్వాహకుల కోసమే ఏర్పాటు చేసి ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. మరో రెండు షాపులను ఒకటి చేసి విక్రయాలు జరుపుతున్నారు.

**- చర్యలు తీసుకుంటాం : దుర్గాభవాని, ఎక్సైజ్ సిఐ, హుజూరాబాద్**

అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్ షాపు నిర్వాహకులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం. అలాగే గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వాహకులపై సైతం చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో నిర్వహించే బెల్టు షాపులకు ఎలాంటి అనుమతులు లేవని, గతంలో సైతం బెల్టు షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకున్నాం. ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటాం.



## ప్రజావాణి ఫిర్యాదులను స్వతరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్‌లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు



స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 34 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మాధురి,వినోద్‌కుమార్,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.